

మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY



విలేకరులు కావలెను



శ్రీచక్ర

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలుకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ 9848334101 8333000509



సంపుటి 10 | సంచిక 78 | కర్నూలు | శుక్రవారం 11 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# నేడు ఒంటిమిట్టలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

### నేడు కళ్యాణోత్సవానికి సిఎం చంద్రబాబు హాజరు





కడప,ఏప్రిల్10(శ్రీచక్ర) : ఒంటిమిట్టలో రమణీయంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభరణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు.. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. ఈ క్రమంలో శుక్రవారం ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయుడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు- సిద్ధం చేశారు..ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. ఒంటిమిట్ట కోదండ రామాలయం కళ్యాణోత్సవంలో పాల్గొననున్నారు. ప్రభుత్వం తరపున రాములవారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని స్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు..కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సేవ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు- వస్త్రాలతో పాటు- ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించనున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్సవం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

# వర్షాలే వర్షాలు.. అల్పపీడనం ఎఫెక్ట్‌తో ఈ ప్రాంతాలకు అలర్ట్..




తెలుగు రాష్ట్రాల్లో ఎండలు, వర్షాలతో భిన్న పరిస్థితులు నెలకొన్నాయి.. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి.. ఈ క్రమంలో భారత వాతావరణ శాఖ, అమరావతి వాతావరణ కేంద్రం కీలక ప్రకటన జారీ చేసింది. పశ్చిమ మధ్య, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళా ఖాతంలో ఈరోజు ఉదయం 08:30 గంటల సమయానికి అదే ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతోంది. సంబంధిత ఉపరితల ఆవర్తనం మధ్య ట్రోపోస్పిరిక్ ఆవరణము వరకు విస్తరించి ఉంది. ఇది వచ్చే 12 గంటల్లో పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దాదాపు ఉత్తరం వైపుకు కదిలే అవకాశం ఉంది. ఉపరితల ద్రోణి పశ్చిమ మధ్య బంగాళాఖాతం ప్రాంతంపై నున్న ఉపరితల ఆవర్తనం దక్షిణ తమిళనాడు వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తు వరకు విస్తరించి తక్కువగా గుర్తించబడినది. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఎలా ఉన్నాయో తెలుసుకోండి..గురువారం, శుక్రవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగంతో వీచే అవకాశం ఉంది.శనివారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది.

# కొండపల్లి బొమ్మల ఔన్నత్యం చాటాలి

**భావితరాలకు అందుబాటులో సృజనాత్మక సంపద**

**ఎక్స్‌పీరియన్స్ సెంటర్ అభివృద్ధికి కృషి**

**జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వెల్లడి**

విజయవాడ,ఏప్రిల్10(శ్రీచక్ర) హస్త కళాకారుల చేతుల నుంచి జీవం పోసుకొంటూ దేశ, విదేశాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న కొండపల్లి బొమ్మ ఔన్నత్యాన్ని నేటి తరానికి చాటిచెప్పేలా.. వన్నె తగ్గని సృజనాత్మక సంపదను భావితరాలకు అందించేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గురువారం కలెక్టర్ వివిధ శాఖల అధికారులతో కలిసి ఇబ్రహీంపట్నం మండలం, కొండపల్లిలో పర్యటించారు. హస్తకళాకారుల సొసైటీ భవనాన్ని పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందేందుకు అపార అవకాశాలున్నాయని.. భౌగోళిక, ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యమున్న జిల్లాను పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా ప్యాకేజీలకు కూడా రూపకల్పన చేసినట్లు- తెలిపారు. ఇందులో భాగంగా శతాబ్దాల చారిత్రక వారసత్వానికి సజీవ సాక్ష్యంగా ఉన్న కొండపల్లి బొమ్మ విశిష్టతను పర్యాటకులకు చాటిచెప్పేలా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. భవనంలో మౌలిక వసతులను అభివృద్ధి చేసి, సుందరీకరణ పనులు చేపట్టి ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నట్లు- తెలిపారు. బొమ్మ చారిత్రక వైభవం, బొమ్మల తయారీకి ఉపయోగించే తెల్ల పొణికి చెక్క, అత్యంత ప్రాచుర్యం పొందిన బొమ్మలు తదితర విశేషాలను కళాకారులు కళ్లకు కట్టినట్లు-గా ప్రత్యక్ష అనుభూతి పొందేలా పర్యాటకులకు వివరించేందుకు ఈ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఉపయోగపడుతుందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కొండపల్లిలో పర్యటించే పర్యాటకులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా పర్యాటక అధికారి శిల్ప, కొండపల్లి మునిసిపల్ కమిషనర్ రమ్య కీర్తన తదితరులు ఉన్నారు.

# పన్నుల వసూళ్లు సజావుగా సాగాలి

### అప్పుడే అభివృద్ధి పనులకు ఆటంకం రాదు

### మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచన



విజయవాడ,ఏప్రిల్10(శ్రీచక్ర) ): పన్నుల వసూళ్లపై దృష్టి పెట్టాలని మున్సిపల్ కమిషనర్లకు మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే అభివృద్ధి ఆగిపోతుందని, చేయాల్సిన పనులు నిలిచిపోతాయని అన్నారు. ఏపీ మున్సిపల్ కమిషనర్ల ఒకరోజు వర్క్ షాపు విజయవాడలో జరిగింది.. వర్క్‌షాప్ కు హాజరైన మంత్రి నారాయణ మాట్లాడుతూ మునిసిపల్ కమిషనర్లు రెవెన్యూ పై దృష్టిపెట్టాలని అన్నారు.. అలాగే కలెక్షన్లు లేకపోతే ఏమీ చేయలేం అన్నారు.. ఏ మునిసిపాలిటీ- కలెక్షన్ ఆ మునిసిపాలిటీలోనే వినియోగించుకునేలా అవకాశం ఇచ్చారు.. వచ్చే మార్చి నాటికి 80 శాతానికి పైగా కలెక్షన్లు జరిగిపోవాలన్నారు.. కుక్కల స్టెరిలైజేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మునిసిపాలిటీ-లు స్వయం పరిపాలన చేయాలి.. కలెక్షన్లు లేనిదే మనం ఏమీ చేయలేం.. 2014-19 మధ్యలో అండర్ అసెస్మెంట్లు రెగ్యులరైజ్ చేయలేదు.. అప్పట్లో రాష్ట ఖజానా బాగానే ఉండేది... ప్రతీ వారం కలెక్షన్ గురించి నేను అడుగుతూనే ఉంటాను.. ట్యాక్స్‌లు కట్టకపోతే కరెంటు- కట్ చేస్తామని స్పష్టం చేశారు..స్వచ్ఛ ఆంధ్ర, మునిసిపాలిటీ-లు 50-50 విధానంలో మెషీన్లు కొనాలి.. రాబోయే రోజుల్లో అంతా మెకనైజ్డ్ విధానాలే... రాబోయే రెండేళ్ళలో మునిసిపల్ బిల్డింగ్ లు కట్టే ఆలోచన లేదన్నారు మంత్రి నారాయణ.. చాలాకాలంగా ఉండిపోయిన చెత్త అక్టోబర్ 2 నాటికి లేకుండా చేయాలి.. ఆఆఇ, ఆఃఊఇ లు కూడా జరగాలి అన్నారు.. కుక్కలకు వేక్సినేషన్ పూర్తిస్థాయిలో జరగాలి.. గుంటూరులో చిన్న పిల్లాడి మరణం చాలా దారుణం.. కుక్కల స్టెరిలైజేషన్ అనేది ప్రధాన అంశంగా మీరు పూర్తి చేయాలి.. వేసవి నీటి ఎద్దడి కష్టం రాకుండా అందరూ చూడాలి... బిందెలు పట్టు-కుని మహిళలు రోడ్ల మీదకు రాకుండా చూడాలి అని ఆదేశించారు మంత్రి నారాయణ.. ఇక, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ.. వచ్చే సంవత్సరంలో మునిసిపల్ కమిషనర్లు ఏం చేయాలి అనేది ఇవాళ వర్క్ షాప్ లో ఇవ్వడం జరుగుతుంది.. ఇవాళ ఇచ్చే విధానాల ఆధారంగా మునిసిపల్ కమిషనర్ల రివ్యూ జరుగుతుంది..

# పోలీసులపై ఇంత నీచంగా వ్యాఖ్యలా

### జగన్‌పై మండిపడ్డ మంత్రి సంధ్యారాణి

విజయనగరం,ఏప్రిల్10(శ్రీచక్ర) వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరలా అధికారంలోకి రావాలంటే... యుగాంతం అయిపోవాలి అంటూ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఎద్దేవా చేశారు.. విజయనగరం జిల్లా మెంటాడ మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆమె.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పోలీసులపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఫైర్ అయ్యారు.. ఓ మాజీ సీఎం.. పోలీసుల బట్టలు ఊడదీస్తాననడం ఎంతవరకు కరెక్ట్ అని నిలదీశారు.. జగన్ సభ్యత సంస్కారం లేని వారిలా మాట్లాడుతున్నారు అని ఫైర్ అయ్యారు.. గొడ్డలి పోటు-కు.. గుండె పోటు-కి తేడా తెలియని వారు.. కోడి కొత్తి డ్రామాలు చేసినవారు.. పదవులు కోసం.. సొంత తల్లినే ఇంటి నుండి గెంటశారు.. ఆస్థి కోసం చెల్లిని బయటకు నెట్టేసినవారు అంటూ కామెంట్ చేశారు. ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న జగన్ మోహన్ రెడ్డికి వన్ ప్లెస్.. వన్ భద్రత ఇవ్వాలి.. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి వారు కాబట్టి , జగన్ మోహన్ రెడ్డి.. నీకు అంత సెక్యూరిటీ- ఇచ్చారు.. నీకు 200 మంది పోలీసులు ఎందుకు, నీ డ్రామాలు వినడానికి ఎవరూ రెడీగా లేరన్నారు సంధ్యారాణి.. నీ వద్దకు జనాలు రావడం లేదు.. 100 మందిని డబ్బులు ఇచ్చి తెప్పించుకొని.. మీద.. మీద పడేసుకొని, ఇది పోలీసులు వైఫల్యం అని చెబుతున్నావు.. పోలీసులు యూనిఫామ్ నువ్వు తీసేస్తావా..? పోలీస్ యూనిఫామ్... అరటి తొక్క అనుకుంటు-న్నావా..? తీసి పారేయడానికి.. అని ఒక పోలీసు సోదరుడు బాగా అడిగాడు..? సె-టైర్లు వేశారు.. ఇక, వైసీపీ మరలా అధికారంలోకి రావాలంటే.. యుగాంతం అయిపోవాలి అని జోస్యం చెప్పారు.. రెడ్ బుక్ అంటే.. ఒక్కొక్కరికి షర్ట్ లు తడిసిపోతున్నాయిన అని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

### మీరు కోరుకున్న విధంగా జగన్ పాలన

### జగన్ 2. పాలన కోసం ప్రజలు ఎదురుచూపు

### చంద్రబాబు హామీలు విస్మరించి అబద్దాలతో కాలక్షేపం

### పాత బీహార్‌లో ఏపి తయారయ్యింది..

### రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

### కర్నూలు జిల్లా నేతలతో వైకాపా అధినేత జగన్



అమరావతి,ఏప్రిల్10(శ్రీచక్ర) ఈసారి కచ్చితంగా మళ్లీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.. జగన్ 2.పాలనలో మీకు కావాలనుకుంటున్న విధంగా జగన్ ను చూస్తారంటూ ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో మరోసారి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేసిన ఆయన.. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆరోపించారు.. సూపర్ సిక్స్ హామీలను అమలు చేయలేని సీఎం చంద్రబాబు నాయుడు.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ దుయ్యబట్టారు.. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి కర్నూలు జిల్లా నేతలతో వైసీపీ అధినేత వైఎస్ జగన్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.. సమావేశానికి హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లాకు సంబంధించిన ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు దిశా నిర్దేశం చేశారు. మంచి చేశాం కాబట్టే ఇవాళ వైసీపీ నేతలు గర్వంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నారని నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైసీపీకి మొదటి బీజం కర్నూలు జిల్లా నల్లకాలువలోనే పడింది. కేవలం ఇచ్చిన మాటకోసం.. ఎందాకైనా వెళ్లామన్నారు. ఆ ప్రస్థానంలో వైసీపీ ఆవిర్భవించింది. బలమైన పార్టీగా ఎదిగింది. ఆరోజు నుంచి ఈరోజు వరకూ విలువలు, విశ్వసనీయతకు అర్థం చెప్పిన వైసీపీలో ఈ రెండింటిని చూసి తనతో పాటుగా అందరూ అడుగులో అడుగు వేశారన్నారు.. చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. ప్రతి ఇంటికీ తన మనుషులను చంద్రబాబు పంపాడు. కరపత్రాలు, బాండ్లు చంద్రబాబు పేరిట పంచారు. ప్రతి వర్గాన్నీ మోసం చేశారు. పదిశాతం (మిగతా 2లో )

# ఏపీలో ఢిల్లీకి మించిన లిక్కర్ స్కామ్..

అనంతపురం(శ్రీచక్ర) : ఆంధ్ర ప్రదేశ్ లో ఢిల్లీ కి మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని... ఈ కేసులో బాధ్యులు ఎవరూ తప్పించుకోలేరని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన అనంతపురం లో మీడియాతో మాట్లాడుతూ... ఇప్పటికే లిక్కర్ స్కామ్‌కు సంబంధించి సిట్ (ూమి) పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక మంచి మద్యం పాలసీ అమలు చేస్తున్నామన్నారు. గత వైసీపీ (ూఅఖ) పాలనలో లక్ష కోట్లు నాన్ డిజిటల్ పేమెంట్స్ జరిగాయని... ఇప్పుడు 52 శాతం డిజిటల్ పేమెంట్స్ ఉన్నాయని, ఏపీ బార్డర్స్‌లో మద్యం విక్రయాలు బాగా పెరిగాయన్నారు. దీని వలన రాష్ట్రానికి ఆదాయం భారీగా పెరిగిందని మంత్రి తెలిపారు.బెల్టు షాపుల మీద ఉక్కు పాదం మోపుతున్నామని, బెల్టు షాపు అనుబంధంగా ఉన్న షాపుల లైసెన్స్ రద్దు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, హత్యలు, అక్రమ కేసులతో రెచ్చిపోయారని, 44 రోజుల పాటు తాను కూడా రాజమండ్రి జైల్లో ఉన్నానని చెప్పారు. జగన్ పాపిరెడ్డిపల్లిలో పోలీసుల్ని బట్టలూడదీస్తానంటూ వ్యాఖ్యలు చేశారని, టీడీపీ నేతల్ని ఇబ్బంది పెట్టిన పోలీసులకు ప్రమోషన్లు ఇచ్చారని అన్నారు. జగన్ పోలీసుల ప్రతిష్టను, ఆత్మస్తైర్యాన్ని దెబ్బతీస్తున్నారని, వాళ్లు అధికారంలోకి వస్తే తలలు తీస్తామని ఓ మాజీ మంత్రి (కారుమూరి నాగేశ్వరరావు) అంటున్నారని, ఖచ్చితంగా వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.గత ఐదేళ్ల కాలంలో జగన్ జమానాలో సాగిన లిక్కర్ మాఫియా కేసులో ఎవరినీ వదలి పట్టేది లేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. మద్యంలో జరిగిన అవినీతి అక్రమాలను ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారన్నారు. క్యాష్ అండ్ క్యారీ పద్ధతిలో దాదాపు రూ.లక్ష కోట్లు లావాదేవీలు జరగడంపై సీఐడీ విచారణ జరుగుతోందని తెలిపారు.



# సంపాదకీయం

## భారత్–అమెరికా కొత్త ఫార్ములా

టారిఫ్స్.. ప్రపంచ వ్యాప్తంగా కల్లోలం సృష్టిస్తున్న వన్ అండ్ ఓన్లీ వర్డ్ ఇది. ట్రంప్ యాక్షన్‌కు చైనా వంటి దేశాలు ప్రతీకారానికి దిగడం ప్రపంచాన్ని కలవరపెడుతోంది. ఈ వాణిజ్య యుద్ధం.. ఎక్కడ ఆర్థిక మాంద్యంగా మారుతుందో అన్న ఆందోళనలే చాలా దేశాల్లో కనిపిస్తున్నాయి. మరి డొనాల్డ్ ట్రంప్ టారిఫ్స్‌పై భారత్ రియాక్షన్ ఏంటి?.. చైనా చేసినట్టు ప్రతీకార పన్నులకు దిగుతుందా? లేక ట్రంప్‌కు తలవంచి సర్దుకుపోతుందా? అంటే ఈ రెండూ కాదు.. అంతకుమించిన ఫార్ములాను తెరపైకి తెచ్చింది. ఆ ఫార్ములా కనుక వర్కౌట్ అయితే ట్రంప్ టారిఫ్స్ ప్రభావం మన దేశంపై ఉండకపోగా.. వాణిజ్యంలో సరికొత్త లక్ష్యాలను చేరుకోవడం ఈజీ అవుతుంది. పైగా ఆ ఫార్ములాను జైశంకర్ హ్యాండిల్ చేస్తున్నారు. కాబట్టి ఫెయిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉండకపోవచ్చు. ఇంతకూ, ట్రంప్ టారిఫ్స్ టెర్రర్ పుట్టిస్తున్న వేళ.. భారత్–అమెరికా అమలు చేయబోతున్న ఫార్ములా ఏంటి 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా దండెత్తింది. అప్పుడు ప్రపంచం రెండుగా చీలింది. ఉక్రెయిన్, రష్యాలో ఎవరు ఎవరివైపు అనే ప్రశ్న తలెత్తింది. కొన్నిదేశాలు ఉక్రెయిన్ వైపు నిలిస్తే.. మరి కొన్ని దేశాలు రష్యా వైపు నిలబడ్డాయి. భారత్ మాత్రం ఎవరివైపూ నిలబడలేదు. తన సిద్ధాంతం శాంతి మాత్రమే అని తేల్చి చెప్పింది. కీవ్‌వైపు నిలవాలని అమెరికా తీవ్ర ఒత్తిడి తెచ్చినా డోంట్ కేర్ అంటూ..అదే మాటపై నిలబడింది. మొదట్లో భారత్ ధైర్యం ఏంటో ప్రపంచ దేశాలకు అర్థం కాలేదు. ఆ తర్వాత మాత్రం భారత్ నిర్ణయమే భేష్ అని ప్రపంచమే అంగీకరించింది. తొందర పడి ఏదో ఒక నిర్ణయం తీసు కుని, గుడ్డిగా ఎవరో ఒకరి పక్షాన నిలవడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ప్రపంచానికి అర్థమైంది. ఇప్పుడు ట్రంప్ టారిఫ్స్ విషయంలో కూడా భారత్ అంతే కూల్‌గా వ్యవహరిస్తోంది. 26శాతం టారిఫ్స్ ప్రకటించగానే తొందరపడి ప్రతీకార పన్నులు ప్రకటించలేదు. ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిం చింది. ఇప్పుడు ఆ మార్గాలే భారత్‌ను బెటర్ పొజిషన్‌లో నిలబెట్టబోతున్నాయి.ట్రంప్ విధించిన టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ చేస్తున్న భిన్నమైన ఆలోచనలకు సాక్ష్యమే ఈ ట్వీట్. అగ్రరాజ్యంపై పరస్పర సుంకాలకు బదులుగా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడంపై మోడీ సర్కార్ దృష్టిసారించింది. దీనిపై ఇరుదేశాల విదేశాంగ మంత్రులు జైశంకర్, మార్కో రూబియో ఫోన్‌లో కీలక చర్చలు జరిపారు. ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందానికి త్వరగా ఆమోదం తెలపాలని ఇరుపక్షాలు అంగీకారానికి వచ్చాయి. ఈ విషయాన్నే భారత విదేశాంగ మంత్రి జైశంకర్ సోషల్ మీడియాలో వెల్లడించారు. “అమెరికా విదేశాంగ మంత్రి రూబియోతో ఫోన్‌లో మాట్లాడా. ఇండో–పసిఫిక్, భారత ఉపఖండం, యూరప్, మధ్య ఆసియా, పశ్చిమాసియా, కరేబి యన్‌లో నెలకొన్న పరిస్థితులపై చర్చలు సాగించాం. భారత్–అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని వీలైనంత త్వరగా చేసుకోవాల్సిన ఆవశ్యకతపై ఏకాభిప్రాయానికి వచ్చాం. దీనిపై మరిన్ని సంప్రదింపులు కొనసాగించేందుకు ఎదురుచూస్తున్నాం అని జైశంకర్ రాసుకొచ్చారు.అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పూర్తయితే ట్రంప్ టారిఫ్స్.. మనకు వరంగా మారే అవకాశాలే అధికంగా ఉంటాయి. ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అంటే.. రెండు దేశాలు పరస్పర అంగీకారంతో దిగుమతులు, ఎగుమతులపై సుంకాలను తగ్గించే డీల్. దీని వల్ల వాణిజ్యానికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. వివరంగా చెప్పాలంటే.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం అమల్లోకి వస్తే, రెండువైపులా చాలా ఉత్పత్తులపై సుంకాలు తగ్గిపోతాయి, లేదంటే రద్దు అవుతాయి. కొన్ని ప్రత్యేక ఉత్పత్తులపై మాత్రమే సుంకాలు కొనసాగొచ్చు. దీని వల్ల భారత్, అమెరికా టారిఫ్ వార్ సమస్య పరిష్కారమవుతుంది. ఇకపై అమెరికా నుంచి వచ్చే ఉత్పత్తులు చౌకగా లభిస్తాయి. అదే విధంగా, భారత్ నుంచి అగ్రరాజ్యానికి ఎగుమతి చేసే ఉత్పత్తులు, సేవలు కూడా మరింత పోటీ ధరలతో అందుబాటులోకి వస్తాయి. దీని వలన భారతీయ తయారీ రంగం, సేవా రంగం మరింత అభివృద్ధి చెందే అవకాశముంది. ఇప్పటికే మన దేశం.. ఆస్ట్రేలియా, మారిషస్, యూఏఈ, దక్షిణ కొరియా, సింగపూర్ వంటి దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇక బ్రిటన్, కెనడా, యూరోపియన్ యూనియన్, ఇజ్రాయెల్‌తో కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ దేశాల సంగతెలా ఉన్నా.. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం ఫైనల్ అయితే.. అది భారత్‌కు గేమ్ ఛేంజింగ్ మూమెంట్ అవుతుందన్నది విశ్లేషకుల అభిప్రాయం. అందుకు చాలా బలమైన కారణాలున్నాయి.చైనా, యూరోపియన్ యూనియన్‌పై అమెరికా ఆర్థిక యుద్ధం చేస్తే, ఆ పరిణామం భారత్‌కు వరంగా మారే అవకాశం ఉంది. ఎందుకంటే ఈ ట్రేడ్ వార్ బడా సంస్థలు భారత్‌కు వచ్చేలా చేస్తుంది. చైనా ఆల్రెడీ.. అమెరికా, యూరోపియన్ యూనియన్‌తో వాణిజ్య యుద్ధంలో ఉంది. అటు యూరోపియన్ యూనియన్ కూడా చైనాకు ప్రత్యామ్నాయం కోసం భారత్‌తోనే సంప్రదింపులు చేస్తోంది. ఈ పరిణామాలు మన దేశ వాణిజ్యానికి కలిసొచ్చే అంశాలే. చైనాను మరిన్ని కష్టాల్లోకి నెట్టేయబోతోంది కూడా ఈ పరిణామాలే. ఓవరాల్‌గా ఒక్కటి మాత్రం నిజం.. సంక్షోభాలు ఎదురైనప్పుడు తొందరపాటు చర్యలతోకాక.. సామరస్యంగా నిర్ణయాలు తీసుకుంటే ఫలితాలు పాజిటివ్‌గా వస్తాయని భారత్ మరోసారి ప్రపంచానికి చాటబోతోంది.

# కార్యదీక్షతో సీతారాముల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయండి

**కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జేసీ అదితిసింగ్ తోకలిసి కల్యాణ వేదిక వద్ద విధుల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష, శిక్షణా కార్యక్రమం**

బద్వేలు,ప్రతి ఒక్కరూ కార్యదీక్షతో విధులు నిర్వర్తించి, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు.జేసీ అదితిసింగ్ సింగ్ తో కలిసి శ్రీ కోదండరామస్వామివారి కల్యాణోత్సవ విధుల నిర్వహణపై సంబందిత లైజన్ అధికారులకు ఒక్కరోజు శిక్షణలో భాగంగా వారికి కేటాయించిన అంశాల్లో పనుల పురోగతిపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 11న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుందన్నారు. సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి సీతారాముల వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారన్నారు. అత్యంత ప్రధాన్యతతో నిర్వహిస్తున్న మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా జిల్లా అధికారులు, టీటీడీ అధికారులు సంయుక్తంగా, సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కళ్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు ప్రముఖులు, అత్యంత ప్రముఖులు రావచ్చునే అంచనాతో అన్ని రకాల ఏర్పాట్లను ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు.కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 121 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి గ్యాలరీలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారామెడికల్, టిటిడి ఉద్యోగులు, పోలీసు, శ్రీవారి సేవకులు ఉండేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కల్యాణ వేదిక ప్రవేశ ప్రారంభంలో తలంబ్రాలు పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 క్యూయేస్క్ లు (కౌంటర్లు) ఏర్పాటు చేశామన్నారు.కళ్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి భక్తుడికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టామన్నారు. నడిచి వచ్చే భక్తుల సౌకర్యార్థం 11 ప్రాంతాలలో ప్రత్యేకంగా షెడ్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో పానకం, మజ్జిగ, చలివేంద్రం, వాటర్ కూలర్లు, పోలీస్, మెడికల్ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీ కోదండరామస్వామివారి ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు భక్తులు చల్లని వాతావరణంలో నడిచేందుకు వీలుగా నీటి పిచకారి యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. భక్తులందరూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వీక్షించేలా 21 ఎల్ ఈడీ స్క్రీన్ లు ఏర్పాటు చేశామన్నారు. ఈ ఏడాది భక్తుల సౌలభ్యం కొరకు అత్యాధునిక టెక్నాలజితో స్క్రీన్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలయం, కల్యాణ వేదిక, పరిసర ప్రాంతాల్లో 38 వివిధ దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు, భక్తులు సులువుగా గుర్తించేదెలా టీటీడీ వారితో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి ప్రత్యేక సదుపాయాలను.. ఒక క్రమపద్ధతి ప్రకారం కళ్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులు సద్వినియోగం చేసుకునేలా చూసుకోవాల్సిన బాధ్యత.. లైజన్ అధికారులదే అని జిల్లా కలెక్టర్. అధికారులకు సూచించారు.ఎక్కడా కూడా ఎటువంటి చిన్న పొరపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సామర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. సంఘటనలు జరుగకుండా జిల్లా, టీటీడీ, పోలీస్ అధికారులు సంయుక్తంగా, నిర్దిష్ట ప్రణాళికలతో విధులను నిర్వర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, జెడ్పి సీఈవో ఓబులమ్మ, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, పలువురు ఎస్డీసీలు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానత,అస్పృశ్యత లపై సమరం చేసిన సమరయోధుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

**-నేడు ఆయన జయంతి**



( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు. స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి.. ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త. బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు? మహాత్మా జ్యోతిరావు పూలే. భౌతికంగా ప్రపంచాన్ని వదిలి 129 ఏళ్లయినా.. బడుగుల మేలు కోసం పూలే పడిన ఆరాటం? ఇప్పటికీ స్ఫూర్తిని పంచుతోంది. ఇవాళ ఆ మహనీయుడి వర్ధంతి సందర్భంగా.. పూలే సేవలను దేశం స్మరించుకుంటోంది.మహాత్మా జ్యోతిరావు ఫూలే. సమాజంలో అన్ని వర్గాలకూ సమాన హక్కులు ఉండాలనీ.. స్త్రీలు సంఘంలో భాగం కావాల్సిందే అని పోరాటం చేసి.. దేశాన్నే మేల్కొలిపిన మహనీయుడు. అగ్రవర్ణాల నుంచి కుల వివక్షను ఎదుర్కొన్నా.. ఆఖరికి చదువుకునేందుకు పరిస్థితులు సహకరించకున్నా.. అన్నీ తట్టుకుని.. అందరి కోసం జీవితం అంకితం చేశారు ఫూలే. వెనకబడిన కుటుంబంలో పుట్టి.. చిన్నప్పటి నుంచే కష్టాలు ఎదుర్కొన్న ఫూలే.. సత్య శోధక్ సమాజ్ పేరుతో ఓ సంస్థ ఏర్పాటు చేశారు. బలహీన వర్గాల తరఫున పోరాడారు. వారికి అన్ని హక్కులూ అందాలని గొంతెత్తారు.ఫూలే బాల్యం కష్టాలతో మొదలైంది. మహారాష్ట్రలోని సతారా జిల్లాలో.. 1827 ఏప్రిల్ 11న ఫూలే పుట్టారు. 9 నెలల వయసులోనే ఫూలే తల్లి చిమన చనిపోయారు. తండ్రి గోవిందరావు ఇంకో పెళ్లి వద్దనుకోవడంతో నర్సు సంరక్షణలో పెరిగారు. ఇబ్బందుల మధ్యే.. ప్రాథమిక విద్య పూర్తి చేశారు. చివరికి చదువు మానేసి తండ్రికి వ్యవసాయ పనుల్లో సహాయపడ్డారు. 12 ఏళ్ల వయసులోనే.. సావిత్రీబాయితో ఫూలే వివాహం జరిగింది. అప్పటి వరకు.. బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాన్ని చూస్తూ పెరిగిన ఫూలే.. పెళ్లి తర్వాత అందరి సంక్షేమం కోసం ఇంటి నుంచే కార్యాచరణ మొదలు పెట్టారు.సమాజంలో మహిళలపై వివక్షకు వ్యతిరేకంగా ఫూలే పని చేశారు. భార్య సావిత్రీబాయికి చదువు చెబుతూ.. మహిళా విద్య కోసం పోరాటం మొదలు పెట్టారు. ఆమె కూడా సహకరించడంతో.. ఫూలే మరింతగా జనాల్లోకి వెళ్లారు. 1848లో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా ఓ స్కూల్ ను ఏర్పాటు చేశారు. ఇలాంటిది.. దేశంలో ఇదే మొదటిదని కొందరంటారు. ఇక.. అగ్రవర్ణానికి చెందిన స్నేహితుడి ఇంట్లో పెళ్లికి వెళ్లి.. అవమానానికి గురైన ఫూలే.. ఆ సందర్భం నుంచి బలహీన వర్గాల తరఫున పోరాటానికి సిద్ధమయ్యారు. కుల, మతాకు అతీతంగా.. ప్రజలందరికీ సమాన హక్కులు ఉండాలంటూ గొంతెత్తారు.ఫూలే పోరాటానికి సమాజంలోని అన్ని వర్గాలనుంచి మెల్లగా మద్దతు పెరిగింది. ఇదే ఉత్సాహంతో.. 1851లో అమ్మాయిల కోసం పెద్ద స్కూల్ ఏర్పాటు చేశారు. గణితం, చరిత్ర, జాగ్రఫీ బోధిస్తూ? ప్రపంచంపై అవగాహన కల్పించారు. ఇలాంటివే మరిన్ని స్కూళ్లు ఏర్పాటు చేసి బాలికల విద్య కోసం వీలైనంతగా కృషి చేశారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన ఫూలే? వితంతువుల పెళ్లిళ్లకు అండగా నిలిచారు. గర్భవతులుగా ఉన్న వితంతువుల కోసం ప్రత్యేక సేవా కేంద్రాలు ఏర్పాటు చేశారు. భార్య సావిత్రీబాయితో కలిసి.. అంటరానితనం రూపుమాపేందుకు జనంలో చైతన్యం పెంచారు.జీవితాన్ని పూర్తిగా బడుగుల పోరాటానికే అంకితం చేసిన ఫూలే దంపతులకు.. పిల్లలు లేరు. వితంతువుల కోసం ఏర్పాటు చేసిన సేవా కేంద్రం నుంచే ఓ శిశువును దత్తత తీసుకున్నారు. ఆ బాబు డాక్టర్ చదువు పూర్తి చేసి ఫూలే దంపతులు చూపిన మార్గంలోనే సమాజ సేవ చేశారు. ఒంట్లో శక్తి ఉన్నంత వరకు పేదల సంక్షేమానికి పాటుపడిన మహాత్మా ఫూలే.. 1888 జూలైలో అనారోగ్యంతో మంచాన పడ్డారు. రెండేళ్ల తర్వాత.. ఆరోగ్యం విషమించడంతో.. 1890 నవంబర్ 28న కన్నుమూశారు.

# మళ్లీ ఖచ్చితంగా మనదే అధికారం

మెదటిపేజీ తరువాయి...

ప్రజలు జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబుకూడా చేస్తాడని నమ్మారు కాబట్టే 50 శాతం నుంచి 40 శాతానికి వైసీపీ ఓటు షేరు తగ్గింది.. చంద్రబాబు వచ్చి 11 నెలలు అయిపోయింది. రెండు బడ్జెట్లు పెట్టిన చంద్రబాబు హామీలు నెరవేరుస్తాడని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నా... హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుందంటూ చంద్రబాబు రాష్ట్రానికున్న అప్పులపై అబద్ధాలు చెప్తున్నారన్నారు. ఏపీ పాత బీహార్ లా తయారైందని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని ఆయన ఆరోపించారు.. వైసీపీ అన్నా.. వైసీపీ కార్యకర్త అన్నా కూడా చంద్రబాబుకు భయం. హామీల అమల్లో, పాలనలో ఘోరంగా ఆయన విఫలమయ్యారు. టీడీపీ కేడర్, నాయకులు ప్రజల దగ్గరకు వెళ్లే పరిస్థితి లేదు. ప్రజలకు దగ్గరకు వెళ్తే కచ్చితంగా నిలదీస్తారు. అందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.. అవినీతి విచ్చలవిడిగా కొనసాగుతోంది. ప్రతి గ్రామంలోనూ మద్యం షాపులు, బెల్టుషాపులు యథేచ్ఛగా వెలిశాయి. పేకాట క్లబ్బులు, ఇసుక, మట్టి, మైనింగ్ మాఫియాలు నడుస్తున్నాయి. వ్యవస్థలన్నీ పూర్తిగా నాశనం అయిపోయాయి. చంద్రబాబు పాలనలో ఆరు నెలలు తిరక్కముందే ప్రజలకు తోడుగా మనం నిలబడాల్సిన పరిస్థితి వచ్చింది.. రామగిరి ఎంపీపీ ఉప ఎన్నికలో వైసీపీ 10కి 9 చోట్ల గెలిచింది.. అక్కడ గెలవాల్సింది వైసీపీ అయితే అక్కడ ఎన్నికను తారుమారు చేయడానికి ప్రయత్నించారు. కోర్టు ఆదేశాలతో ఎంపీటీసీలకు భద్రత ఇవ్వాల్సింది పోయి, పోలీసులే ఎంపీటీసీలను బెదిరించే కార్యక్రమాలు చేశారు. రామగిరి ఎస్సై, ఎంపీటీసీల వాహనం ఎక్కాడు. వీడియో కాల్‌లో ఎమ్మెల్యేతోనూ, ఎమ్మెల్యే కుమారుడితోనూ టీడీపీకి అనుకూలంగా ఓటేయమని బెదిరించారు. వైసీపీ పార్టీ ఎంపీటీ–సీలు ఎన్నిక సమయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వేరే మండల కేంద్రానికి తీసుకెళ్లి బైండోవర్ చేసే కార్యక్రమం చేశారు. దీనికి వ్యతిరేకంగా ధర్నాచేస్తే పార్టీ జిల్లా అధ్యక్షురాలు మీద, ఇన్‌ఛార్జి మీద కేసులు పెట్టారు. దీని తర్వాత మన పార్టీ తరఫున యాక్టివ్‌గా ఉన్న లింగమయ్యను హత్యచేశారని ఆరోపించారు.. ఇంతలా దిగజారిపోవాల్సిన అవసరం ఉందా.. ఇలాంటి పరిస్థితుల మధ్య మనం యుద్ధం చేస్తున్నాం.. కష్టాలు అనేవి శాశ్వతంగా ఉండవు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు గట్టిగా నిలబడాలి.. వైసీపీ కచ్చితంగా అధికారంలోకి వస్తుంది.. జగన్ 2. లో ప్రతి కార్యకర్తకు జగన్ భరోసాగా ఉంటాడని స్పష్టం చేశారు.. సమావేశానికి మాజీ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, మేయర్ బీవై రామయ్య, మాజీ ఎమ్మెల్యేలు శ్రీదేవి, శిల్పా రవి, కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదన్ సహా పలువురు నేతకు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు..

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



కర్నూలు, ఏప్రిల్ 19 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఉత్తర్వుల మేరకుఈ గురువారం కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మధుసుధన్ గౌడ్ కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిదిలో శరీన్ నగర్ లోని ప్రజలతో సమావేశం జరిపి వారికి సీసీ కెమెరాలు వాటి వళ్ళ కలిగే ప్రయోజనాలు, సైబర్ నేరాలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు వివరించడం జరిగింది. అలాగే యువత గంజాయి మరియు డ్రగ్స్ వంటి మహమ్మారి జోలికి వెళ్ళకుండా ఉండాలి అని, డ్రగ్స్ బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అని, డ్రగ్స్ మరియు గంజాయి గురించిన సమాచారం ఉంటె తమకు తెలియజేయాలి అని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్య తీసుకోబడుతుంది హెచ్చారించారు. ఈ కార్యక్రమం లో ఎస్ ఐ కె. గోపీనాథ్, కర్నూలు నాల్గవ పట్టణ సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తులకు ఘన సన్మానం





కర్నూల్ లీగల్, ఏప్రిల్ 10(శ్రీ చక్ర) : జిల్లా కోర్టు లోని కర్నూలు జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం బదిలీపై వెళ్తున్న కర్నూలు మొదటి అదనపు జిల్లా జడ్జి జి.భూపాల్ రెడ్డి, కర్నూలు 6వ అదనపు జిల్లా జడ్జి పి.పాండురంగారెడ్డిలను జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హరినాథ్ చౌదరి, వెంకటేశ్వర్లు, ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ రవి గువెర శాలువా, పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్తి, న్యాయమూర్తులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

ధర్మపురి,ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఈ సత్య ప్రసాద్ అన్నారు. గురువారం రోజున ధర్మపురి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఆస్పత్రికి వచ్చే రోగుల ఓపీ సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్, ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్, మెడికల్ ఫార్మసి కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని,వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయ పాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారని ఆరా తీశారు.ఆర్యోగ మహిళా కేంద్రంలో భాగంగా ప్రతి మంగవారం రోజున మహిళలకు ఉచితంగా అందించే 6 రకాల వైద్య పరీక్ష లను థైరాయిడ్, క్యాన్సర్, ఆస్తమా వంటి పరీక్షలు ఎలా చేస్తున్నారో ఎన్ని చేస్తున్నారని డాక్టర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆసుపత్రి పైన భవనం రెండు కోట్ల తో నిర్మిస్తున్న పనులను 70% పూర్తయిందని ఇంకా 30% పనులను తుది దశకు రెండు నెలల్లో తీసుకురావాలని అధికారులను ఆదేశించారు పనులను వేగవంతం పెంచాలని పూర్తిస్థాయిలో పనులు చేయాలని అధికారులు ఆదేశించారు.ఆసుపత్రి ఆవరణలోని వున్న పిచ్చి మొక్కలను తొలగించాలి ఎప్పటికప్పుడు శానిటైజర్ చేయాలని అధికారులను ఆదేశించారు.

## పోలీసులపై జగన్ వ్యాఖ్యలను ఖండించిన పురందేశ్వరి

అమరావతి ఏప్రిల్ 10,ఏ రాజకీయ నాయకుల చొరవతోను,ఏదొక వ్యవస్థ చొరవతోను పోలీసులు అవ్వరు. ఎంతో కష్ట తరమైన పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యాక వారు ఆ అర్హత సాధిస్తారని బీజేపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. శాంతి భద్రత లని కాపాడే బాధ్యతని వారి భుజాన వేసుకునేటువంటి నాలుగోవ సింహం గా పోలీస్ వ్యవస్థని ప్రతి ఒక్కరు గుర్తిస్తుంటారు. వారి ప్రాణాలని పెట్టి శాంతి భద్రతలని కాపాడటంలో ప్రధాన పాత్ర పోసిస్తారు. నాలుగోవ సింహం గా పరిగినించబడిన పోలీస్ వ్యవస్థని ఉద్దేశించి జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలని ఖండిస్తున్నామని అన్నారు.సత్యసాయిజిల్లా ఎస్పీ ఒక మహిళ అని కూడా లేకుండా విచక్షణ కోల్పోయి జగన్ వ్యాఖ్యానించటం సమంజసం కాదు. 5వేల మంది మహిళ పోలీస్ లు ఉన్నారనే విషయం జగన్ కి తెలుసా అని ప్రశ్నించారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
శుక్రవారం 11 ఏప్రిల్ 2025

## వైద్యాలన్నింటిలోకెల్లా హోమియో వైద్యం చాలా ఉత్తమమైనది జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది





కర్నూల్ లీగల్, ఏప్రిల్ 10 ( శ్రీ చక్ర ): వైద్యాలన్నింటిలోకెల్లా హోమియో వైద్యం చాలా ఉత్తమమైనదని, చిన్నపాటి మందుతోనే తీవ్రమైన వ్యాధులను సైతం నయం చేయడం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది అన్నారు. జిల్లా కోర్టులోని న్యాయ సేవా సదన్ లో గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు దయాల్ బాగ్ రాధాస్వామి సేవా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ హోమియో దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి జి. కబర్ది హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం ఎండ కాలంలో వడదెబ్బ తగలకుండా ఉండేందుకు హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ లీలా వెంకట శేషాద్రి, కర్నూలు బార్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, ఎన్జీవో గంగాధర్ రెడ్డి న్యాయవాదులు మరియు కోర్ట్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : డాక్టర్ శంకర్ శర్మ



కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 10 (శ్రీ చక్ర ) : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. నగరంలోని ఇండోర్ స్టేడియంలో తైక్వాండో క్రీడాకారులకు బ్లాక్ బెల్టు ప్రధాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని క్రీడాకారులకు బ్లాక్ బెల్టులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ తైక్వాండో మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. తైక్వాండో లో బ్లాక్ బెల్టు సాధించిన మహిళ నలుగురు పురుషులను ఎదురించే ఆత్మస్థైర్యాన్ని కలిగి ఉంటారన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ అవకాశాలు కుడా వస్తాయని తెలిపారు. పేద క్రీడాకారులకు ప్రభుత్వాలతో పాటు ధనవంతులు సైతం సహాయం చేయాలని కోరారు. క్రీడాకారులు మంచి ఆహారపు అలవాట్లు కలిగి ఉండి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు, శిక్షకుడు వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల్లో వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవు

### ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి



కర్నూలు, ఏప్రిల్ 10 ( శ్రీచక్ర):నగరంలోని మురుగు కాలువల్లో మురుగునీరు కాకుండా వ్యర్థాలు వేస్తే చర్యలు తప్పవని నగరపాలక ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బంగారుపేటలోని ఓ హోటల్ నిర్వాహకులు కొంతకాలంగా వ్యర్థాలను మురుగు కాలువలో వేస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో, గురువారం సంబంధిత హోటల్ నిర్వాహకులకు ప్రజారోగ్య అధికా రి నోటిసులు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మురుగు కాలువల్లోకి కేవలం మురుగునీరు మాత్రమే రావాలని, అందుకు భిన్నంగా ఏవైనా వ్యర్థాలు వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యర్థాల కారణంగా మురుగు వ్యవస్థకు తీవ్ర ఆటంకం కలుగుతుందని, నగర ప్రజలు, హోటల్ రెస్టారెంట్లు, మాంసపు దుకాణదారులు, ఇతరత్రా అన్ని వాణిజ్య సముదాయాల దుకాణదారులు దీనిని గ్రహించి, నగరపాలక సంస్థకు సహకరించాలని ప్రజారోగ్య అధికారి కోరారు.

## ప్రభుత్వ ఆస్తులపై బ్యానర్లు, పోస్టర్లు అతికిస్తే కఠిన చర్యలు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర): నగరంలో కూడళ్లపై, డివైడర్లపై, ప్రభుత్వ ఆస్తులపై పోస్టర్లు, బ్యానర్లు అతికిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కూడళ్లలపై, డివైడర్ల మధ్యలోని స్తంభాలపై, గోడలపై బ్యానర్లు, పోస్టర్లు అతికించడం వల్ల, అవి నగర అందాన్ని చెడగొడుతున్నాయని పేర్కొన్నారు.కావునరాజకీయపార్టీలు,



మతపరమైన సంస్థలు, ఇతర ప్రైవేటు సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. దీనిని ఎవరైనా అతిక్రమించినగరసుందరీకరణకు ఆటంకంకలిగిస్తే,వారిపైమున్సిపల్‌చట్టం1955, సెక్షన్ 163 ,164ప్రకారంరూ.1 లక్ష వరకు జరిమానా విధిస్తామని కమిషనర్ హెచ్చరించారు. అదేవిధంగా అనుమతి ప్రైవేటు ఆస్థులపై పోస్టర్లు బ్యానర్లు అతికించినా చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు.

## నూతన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టీజీ వెంకటేష్ దంపతులు





కర్నూలు, ఏప్రిల్ (శ్రీచక్ర): పవిత్ర తుంగభద్రా నది తీరంలో సంకల్ బాగ్ వద్ద ప్రజల కోసం నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ మహాగణపతి పూజతో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వారు శ్రీకారం చుట్టారు. నేటి నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి 12వ తేదీన విగ్రహ ప్రతిష్ట,ప్రాణా ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు వేద పండితులు తెలిపారు. వరుసగా మూడు రోజులపాటు జరిగే ఈ పూజలు 12వ తేదీన జరిగే పూర్ణాహుతి కార్యక్రమంతో ముగుస్తాయని వారు తెలిపారు. మూడు రోజులు పాటు జరిగే అన్ని ముఖ్య కార్యక్రమాలలో టీజీ వెంకటేష్ దంపతులు పాల్గొంటారని అర్చకులు తెలిపారు.

## ఆస్తి పన్ను బకాయిలపై 50% వడ్డీ మాఫీ గడువు పొడిగింపు

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ**

**ఆస్తి పన్ను నాలుగు రోజుల్లో నాలుగున్నర కోట్ల వసూళ్లు**

**ఆస్తి పన్నుపై 5% రాయితీకి విశేష స్పందన**



కర్నూలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర): ఆస్తి పన్ను బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం మరో శుభవార్త తెలిపిందని, ఆస్తి పన్నుపై 50% వడ్డీ మాఫీ పొందేందుకు గడువు ఏప్రిల్ 30 వరకు పొడిగించిందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డీపై మాఫి నూతన సంవత్సర ప్రారంభ నెలలో సైతం వర్తింపజేయడం ఇదే మొదటిసారి అని, ఈ మేరకు గురువారం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 66 జారీ చేసిందన్నారు. కాగా ఇప్పటికే నూతన సంవత్సర పన్నులను ఏక మొత్తంలో చెల్లించే వారికి 5% రాయితీకి పన్నుదారుల నుండి విశేష స్పందన లభిస్తోందన్నారు. గడిచిన నాలుగు రోజుల్లో ఆస్తి పన్ను, రూ.4.50 కోట్లు వసూలు అయిందని, అలాగే తాగునీటి కొళాయి చార్జీలు రూ.50 లక్షలు వసూలు అయ్యాయని పేర్కొన్నారు. కావున మిగిలిన బకాయిదారులు తక్షణమే తమ పన్నులను చెల్లించి, బకాయిలపై 50% వడ్డీ రాయితీ, 2025-26 వ సంవత్సర పన్నులపై 5% పొందాలని అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ కోరారు.

## రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర): పైలెట్ గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే లో లోపాలు లేకుండా సమగ్రంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సర్వే, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం మధ్యాహ్నం రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా ఎంపికైన సి.బెలగల్ మండల కేంద్రంలోని సి.బెలగల్ గ్రామ పొలాల్లో జరుగుతున్న రీ సర్వే పని తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కి సంబంధించి గ్రౌండ్ ట్రూతింగ్ పనులు పూర్తి చేశారా? లేదా? అని కలెక్టర్ ఏడి, సర్వే ని అడిగి తెలుసుకున్నారు.. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రీ సర్వే పక్కాగా నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రోవర్ ద్వారా తీసుకున్న కో ఆర్డినేట్ పాయింట్స్ ను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.అక్కడే ఉన్న పొలం రైతులు మల్లకొల్లు, లింగన్న ల తో కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే నిర్వహించేటప్పుడు ముందుగా నోటీసులు ఇచ్చారా? కొలతలు వేసే సమయంలో మీరు ఉన్నారా? ఏమైనా ఇబ్బందులు కలిగాయా అని కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు... పొలంలో పంట ఏం వేశారు ? ఎకరానికి ఎంత పెట్టుబడి పెట్టారు?? ఎకరానికి ఎంత దిగుబడి వచ్చింది??? లాభం ఎంత వచ్చిందనే విషయాలను కలెక్టర్ రైతులను ఆరా తీశారు ? ఉల్లి పంట వేయడం జరిగిందని ఈసారి ఉల్లి పంటకి ధర బాగున్నప్పటికీ, నీటి నాణ్యత సరిగా లేకపోవడంతో అనుకున్న స్థాయిలో చేతికి పంట రాలేదని కలెక్టర్ కి రైతులు వివరించారు. పంట దిగుబడి ఎందుకు తక్కువగా వస్తుంది, నీరు పొలాలకు ఎందుకు సరిగ్గా ఉపయోగకరంగా లేదు అనే విషయాలను తెలుసుకునేందుకు నీటిని, సాయిల్ ను చెక్ చేయించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, సర్వే ఏడి మునికన్నన్ తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్బాల్ క్రీడాకారిణి ముస్కాన్ కు నాయకులు ఆర్థిక సాయం





మంత్రాలయం , ఏప్రిల్ 10, (శ్రీచక్ర) : జాతీయ స్థాయి ఫుట్బాల్ క్రీడలకు ఎంపికైన ముస్కాన్ కు రాజకీయ నాయకులు రూ. 15 వేల ఆర్థిక సాయం అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు హంపయ్య , వ్యాయామ ఉపాధ్యాయులు బసవరాజు నరసింహరాజులు కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆయన విలేకరులకు సమాచారం అందించారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని కొల్హాపూర్ లో ఈనెల ఏప్రిల్ 22 నుండి 31 వరకు జాతీయ స్థాయి ఫుట్బాల్ పోటీలకు మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న ముస్ఖాన్ ఎంపికైన నేపథ్యంలో క్రీడాకారిణి ముస్కాన్ తండ్రి ఆటో డ్రైవర్ షేక్ అహ్మద్ కు ఆర్థిక స్తోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న వ్యాయామ ఉపాధ్యాయులు వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డికి , టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డికి, చేరవేశామని చెప్పారు. స్పందించిన వారు ఎమ్మిగనూరు భీమా నిలయంలో ప్రదీప్ రెడ్డి రూ. 10 వేలు, మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో రాఘవేంద్ర రెడ్డి రూ. 5 వేలు సహృదయంతో ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. గత జనవరి నెలలో సత్యసాయి జిల్లా హిందూపూర్ లో జరిగిన అండర్ -14 రాష్ట్రస్థాయి ఫుట్బాల్ పోటీలలో కర్నూలు జిల్లా తరపున పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎస్జిఎఫ్ఐ ( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ) ఆధ్వర్యంలో జరిగే జాతీయస్థాయి అండర్ 14 ఫుట్బాల్ పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు.

## యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్న కర్నూలు పోలీసులు





కర్నూలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఈవ్ టీజింగ్, ఆకతాయి పనులకు పాల్పడే వారి పై జిల్లా పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసు అధికారులు హెచ్చరించారు. జిల్లాలోని ఆయా పాఠశాలలు, కళాశాలల వద్ద యాంటీ ఈవ్ టీజింగ్ బీట్ లను తనిఖీ చేస్తున్నారు. ఈవ్ టీజింగ్ , ఆకతాయిల వల్ల ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన చేస్తున్నారు. జిల్లా ఎస్పీ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత యాంటీ ఈవ్ టీజింగ్ ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజింగ్ బీట్స్ ను కొత్తగా అమలులోకి తీసుకొచ్చారు. వివిధ కళాశాలలు, పాఠశాలల వద్ద ఈవ్ టీజింగ్ ను అరికట్టడం కోసం ప్రతి రోజు జిల్లా వ్యాప్తంగా 36 ఈవ్ టీజింగ్ బీట్స్ విధులు నిర్వర్తిస్తున్నారు. ఈవ్ టీజింగ్ ను అరికట్టేందుకు ప్రత్యేకంగా డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తున్నారు. ఇప్పటివరకు ఈవ్ టీజింగ్ పాల్పడే వారి పై నిఘా ఉంచి 6,853మందినిజిల్లాలోనివి విధపోలీసుస్టేషన్లల లో,పాఠశాలలు, కళాశాల లు, విద్యాసంస్థల వద్ద ఈవ్ టీజింగ్ బీట్స్ పోలీసులు కౌన్సిలింగ్ చేశారు.

## కీర్తన అనాధ ఆశ్రమాన్ని తనిఖీ చేసిన న్యాయమూర్తి



కర్నూల్ లీగల్, ఏప్రిల్ 10 ( శ్రీ చక్ర ): కర్నూల్ లోని వెంకటరమణ కాలనీలో గల కీర్తన అనాధ ఆశ్రమాన్ని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి బి. లీలా వెంకట శేషాద్రిగురువారం తనిఖీ చేశారు. న్యాయమూర్తి ఆశ్రమంలోనీ నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనాధ ఆశ్రమంలో సరైన రికార్డులు లేవని అలాగే పరిశుభ్రతను పాటించడం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాధాశ్రమానికి సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు. రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకటహరినాథ్, డిప్యూటీ చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, పారా లీగల్ వాలంటీర్ రాయపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరిస్తాం -ఎన్నికల ఎలక్ట్రోలర్ అధికారి అనురాధ



మంత్రాలయం , ఏప్రిల్ 10, (శ్రీచక్ర ) : రెవెన్యూ సదస్సు, ప్రజా సమస్యల పరిష్కర వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కరిస్తామని ఎన్నికల ఎలక్ట్రోలర్ అధికారి అనురాధ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన మంత్రాలయం తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ రంజిత్ బాష ఆదేశాల మేరకు రైతులు , ప్రజలు రెవెన్యూ సదస్సులో , ప్రజా పరిష్కర వేదిక లో ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కరిచడానికి రావడం జరిగిందన్నారు. రెవిన్యూ సదస్సులో 129 ఫిర్యాదులు వచ్చాయని అన్ని ఫిర్యాదులు పరిష్కరిచడం జరిగిందని , అలాగే ప్రజా సమస్యల పరిష్కర వేదికలో 785 ఫిర్యాదులు వచ్చాయని అందులో 746 ఫిర్యాదులులు పరిష్కరిచడం జరిగిందన్నారు . ఇంకా దాదాపు 40 ఫిర్యాదులు పరిష్కారం కావాలన్నా రు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు ఆనంద్ , సిబ్బంది ఉన్నారు.


# విద్యారంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

## కృత్తివెంటి కళాశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ




రామచంద్రపురం, ఏప్రిల్ 10( శ్రీచక్ర)విద్య రంగానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం అన్నారు. రామచంద్రపురం కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జాతీయ జూనియర్ కళాశాలలో కూటమి ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి ముందుగానే ఉచితంగా అందజేస్తున్న నోటు పుస్తకాలను కూటమి పార్టీ నాయకులు,చేతుల మీదుగా గురువారం కళాశాలలో పంపిణీ చేశారు. మొత్తం 299 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గాను ఒకొక్కరికి ఆరు రూల్స్ నోట్ పుస్తకాలు, ఆరు తెల్లకాగితాల నోటు పుస్తకాలు అందజేశారు. వీరిలో 157 మంది జనరల్ ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి విద్యార్థులు కాగా142 మంది ఒకేషనల్ విద్యార్థులకు ఈ పంపిణీ జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ వీరన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మేడిశెట్టి శేషారావు, కంచుమర్తి బాబురావు, సిరిగినీడీ దుర్గ ప్రసాద్, గ్రంధాలయ అధికారి నిమ్మకాయల చక్రధర్, పిడి జంపని రఘురాంఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వై. సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలు



మంత్రాలయం, ఏప్రిల్ 10(శ్రీచక్ర) : టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలను మంత్రాలయం మండల కేంద్రంలో వైస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి , వైస్సా ర్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్ లోని రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు, దుర్గా మాత, గణపతి విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. అనంతరం గోరుకల్లు కృష్ణ స్వామి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అంతకు ముందు మంత్రాలయం గ్రామంలో వెలసిన అన్ని దేవాలయాల్లో దేవత మూర్తులకు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో నారికేళాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉపసర్పంచ్ లు హోటల్పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, జనార్దన్ రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, వడ్డే నారాయణ, శివకుమార్, మాధవరం రాజశేఖరరెడ్డి అనుచరులు వీరన్న స్వామి, గోపీనరసింహులు, ఫరీద్, ఖాసీం, షేక్షావలి,నర్సన్న,ముత్తు ముఖ్యనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఎమ్మిగనూరు పట్టణ ఎస్సైగా మధుసూదన్ రెడ్డి త్వరలో బాధ్యతలు స్వీకరణ,**

ఎమ్మిగనూరు ఏప్రిల్, 10( శ్రీ చక్ర):- ఎమ్మిగనూరు పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాయక్ ను పెద్దకడబూరు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ కావడంతో, ఆయన స్థానంలో ఎమ్మిగనూరు పట్టణ ఎస్ఐగా సైబర్ క్రైమ్ సెల్ లో విధులు నిర్వహిస్తున్న పి. మధుసూదన్ రెడ్డిని ఎమ్మిగనూరు పట్టణ ఎస్సైగా బదిలీ కావడంతో ఆయన త్వరలో బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

# పెద్దకడూరు మండల ఎస్సైగా డాక్టర్ నాయక్ త్వరలో బాధ్యతలు స్వీకరణ,

పెద్దకడబూరు, ఏప్రిల్, 10( శ్రీ చక్ర):- పెద్దకడబూరు మండల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పి. నిరంజన్ రెడ్డిని గూడూరు మండలం పోలీస్ స్టేషన్ ఎస్ఐగా పోస్టింగ్ రావడంతో గూడూరు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఎమ్మిగనూరు పట్టణ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నాయక్ ను పెద్దకడబూరు మండల పోలీస్ స్టేషన్ ఎస్ఐగా త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నట్లు సమాచారం.

# కాజులూరు బిజెపి ఆధ్వర్యంలో "పల్లెకు పోదాం".

## మోడీ ప్రజాసంక్షేమ పథకాలు ప్రజల్లోకి గ్రామ గ్రామాన బిజెపి శ్రేణులు సందడి



కాజులూరు, ఏప్రిల్ 10(శ్రీచక్ర)బిజెపి జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, పిలుపు మేరకు, కాజులూరు మండలంలో తలపెట్టిన, గావ్ చలో "పల్లెకు పోదాం" కార్యక్రమం, మండల అధ్యక్షులు పున్యమంతుల శివాజీ అధ్యక్షతన ఆపార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈమేరకు గురువారం మండలం పరిధిలో 26 గ్రామాలకు 26 మంది కార్యకర్తలను ఈ కార్యక్రమం పురస్కరించిన ఆయాచోట్ల నియమించారు. ఎంతో వాండ్లపాడులో గ్రామ





గ్రామాన బిజెపి శ్రేణులతో సందడి నెలకొంది .వీరు ఆయా గ్రామాల్లో స్థానిక కార్యకర్తలందరితో కలిసి పార్టీ నిబంధనలకు లోబడి ఎనిమిది గంటలు ప్రజల వద్దకు వెళ్లి బిజేపి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అందించే సంక్షేమ పథకంలో భాగంగా ఉచిత బియ్యం , ఉచిత గ్యాస్ కనెక్షన్లు, కిసాన్ రైతులకు 2000 రూపాయలు వేయడంలో ఇళ్ళు మంజూరు విషయంలో గానీ ఇంటింటికీ కుళాయిలు , గ్రామంలో సమస్యలు ఉన్నాయో లేదో క్షుణ్ణంగా తెలుసుకుని ప్రతి ఒక్కరిని కలుసుకుని రిపోర్టు సాయంత్రానికల్ల ఇవ్వాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో భాగంగా కుయ్యేరు గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహించారు అలాగే జగన్నాథగిరి ఎంపీటీసీ కొప్పన లక్ష్మి , జిల్లా ఉపాధ్యక్షురాలు తరాటం అమ్మాజీ నేషనల్ కౌన్సిల్ నెంబర్ రొక్కాల సత్తిబాబు మండల ఉపాధ్యక్షులు పోలిశెట్టి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శిలు నిమ్మన రాజేష్, వాసంశెట్టి రామకృష్ణ , ఓబిసి మోర్చ ఇంచార్జి జక్కా శ్రీనివాసరావు ,ఎస్సీ మోర్చా ఇంచార్జ్ పినిపే సతీష్ చంద్ర, పదాధికారులతో పాటు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామచంద్రపురంలో నిరుద్యోగ నిర్మూలన మా లక్ష్యం!

## మెగా జాబ్ మేళాకు విశేష స్పందన. మంత్రి సుభాష్ తండ్రి సత్యం

రామచంద్రాపురం, ఏప్రిల్ 10 (శ్రీచక్ర)రామచంద్రపురం నియోజవర్గంలో నిరుద్యోగాన్ని రూపుమాపడమే మంత్రి సుభాష్ లక్ష్యమని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం వి ఎస్ ఎం కళాశాలలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. రామచంద్రపురం నియోజవర్గంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, బీటెక్ చదువుకున్న నిరుద్యోగులు జాబ్ మేళాకు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో అమెరికా బేస్డ్ ఏజే జెమ్స్ రిజిస్టర్ కంపెనీ సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ (కాకినాడ) హెచ్ఆర్ వై ఎస్ ఎస్ రావు ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించారు. తొలుత జాబ్ జాబ్ మేళాకు హాజరైన వారిని ఉద్దేశించి సత్యం మాట్లాడుతూ తమ కుమారుడు మంత్రి సుభాష్ కోరిక మేరకు ఇప్పటికే పలు జాబ్ మేళాలు నిర్వహించి, నిరుద్యోగులకు,పేద విద్యార్థులకు తమ ఫౌండేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. సేవే సత్యం సేవే నిత్యం నినాదంతో పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఫార్మా, ఆక్వా రంగాలకు మంచి భవిష్యత్తు ఉందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ రంగాలకు అత్యధిక ప్రాముఖ్యత ఇస్తున్నాయన్నారు. సంధ్య ఆక్వా ఎక్స్పోర్ట్ హెచ్ఆర్ వై ఎస్ ఎస్ రావు మాట్లాడుతూ జాబ్ మేళాకు సుమారు




300 మంది హాజరయ్యారు అన్నారు. కాకినాడ సమీపంలోని మూలపేటలో అంతర్జాతీయ ప్రమాణాలతో తమ కంపెనీ పనిచేస్తుంది అన్నారు. మంత్రి సుభాష్ సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళా ఏర్పాటు చేశామన్నారు. అభ్యర్థుల ఇంటర్వ్యూల ప్రక్రియ పూర్తయిన తర్వాత వారం రోజుల్లో నియామక పత్రాలు అందిస్తామన్నారు. ఎంపికైన వారికి జీతంతో పాటు, భోజన, రవాణా సదుపాయం, ఈ ఎస్ ఐ, పిఎఫ్, సౌకర్యా లుంటాయన్నారు. కార్మిక చట్టాలను అనుసరించి అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. నిరుద్యోగులైన యువతీ, యువకులు పట్ల మంత్రి సుభాష్ ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో ఉన్నారన్నారు. అనంతరం ఇంటర్వ్యూకు హాజరైన వారితో ముఖాముఖి నిర్వహించి, కంపెనీ యొక్క విధి విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్, కూటమి నాయకులు, నిరుద్యోగ యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు

# పవన్ ఆశయాలకు తూట్లు- సిమెంట్ రోడ్డు ధ్వంసం

## కేసునమోదు తాత్సారం జరుగుతున్న సమస్య శీల గ్రామంలో రహదారి ధ్వంసంపై సర్వత్రా విమర్శలు



కాజులూరు, ఏప్రిల్ 10 ( శ్రీచక్ర)రాష్ట్రవ్యాప్తంగా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రహదారులు ఒక ఉద్యమంలా కొనసాగుతున్న తరుణంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు తూట్లు పొడుస్తూ ఆనిర్మాణాలకు పలుచోట్ల అపశృతులు చోటు చేసుకుంటున్నాయి. ఈ తరహాలో కాకినాడ జిల్లా కాజులూరు మండల శీల గ్రామంలో ఒక రహదారి నిర్మాణంలో స్థానికులు విచక్షణ రహితంగా రహదారి తోపాటు ,నిదులు వినియోగ సమాచారం తెలిపే సిమెంటు దిమ్మ ను సైతం ద్వసం చేయడం గ్రామంలో చర్చనీయాంసంగా మారిండి. దీంతో విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్





కోమలి వెంకటరమణ , కార్యదర్శి బి హేమ దేవి, కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీడీవో సంబంధిత శాఖాధికారులకు అధికారులకు విషయం తెలియజేయగా సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.అయితే ఇక్కడ రహదారి ద్వంసం చేసిన నిందితులు మాస్థలంలో రహదారి నిర్మాణం చేపట్టడంతో తీసివేశామని సమర్థించుకోవడంతో సమస్య జటిలమైయింది . దీంతో గొల్లపాలెంపోలిస్టేషన్లో సైతం పిర్యాదు చేశారు. ఇక్కడ గ్రామ కంఠంలో వేసిన రహదారిని ఏ విధమైన హక్కు లేకుండా విచక్షణ రహదారిగా రహితంగా రోడ్డు, దిమ్మ ను సైతం ద్వసం చేయడం, ఈ విషయంలో సమస్య పరిష్కారం కాకుండా అధికారులు తాచారం చేయడంపై గ్రామంలో ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి రహదారి నిర్మిస్తే దాన్ని పాడు చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.రహదారి దాంసం చేసిన వారిపై కేసు పెట్టాం ఎంపీడీవో రాంబాబు. శీల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మాణం చేపట్టిన రోడ్డుతో పాటు సమాచారం తెలిపే దిమ్మను ద్వసం చేసిన వారిపై కేసు పెట్టమని కాజులూరు ఎంపీడీవో జె.రాంబాబు పేర్కొన్నారు. అలాగే ఈ విషయమే గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ని సంప్రదించగా ఆయన సైతం శీల గ్రామం నుండి రహదారి ద్వంసంపై తమకు ఫిర్యాదు వచ్చిందని సమస్య గ్రామంలో పరిష్కరించేందుకు పెద్దలు స్థానిక సర్పంచి, నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని తాను పరిశీలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలి

## విద్యాలయం పరిసరాలను, తరగతి గదుల్లో పరిశుభ్రతను పాటించాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 10 (శ్రీచక్ర): విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత స్థానానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. గురువారం సి.బెలగల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులతో సంభాషించారు.. స్నాక్స్ ఏమిచ్చారు , భోజనం రుచిగా ఉంటోందా, మీలో ఎంతమంది ఉన్నత చదువులు చదువుకొని జీవితంలో స్థిరపడాలనుకుంటున్నారు, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని కలెక్టర్ విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని, ఉన్నత స్థానానికి చేరుకోవాలని, తల్లిదండ్రులకు అండగా నిలవాలని విద్యార్థులకు సూచించారు.. తరగతి గదుల్లో పుస్తకాలు అస్తవ్యస్థంగా ఉండడంతో, ఒకచోటకు చేర్చి తరగతి గదులను శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ క్లాస్ టీచర్ ను ఆదేశించారు.

అదే విధంగా భోజనాలకు సంబంధించిన మెనూ ను తరగతి గదుల బయట ప్రదర్శించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. తరగతి గదుల్లో వెలుతురు బాగా ఉండేలా చూసుకోవాలని, ఫ్యాన్ లను మరమ్మతులు వెంటనే చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వంట గదిని పరిశీలించారు.. మెనూ ప్రకారమే ఆహార పదార్థాలను చేస్తున్నారా? గ్యాస్ పొయ్యి ఉపయోగిస్తున్నారా ? నెలకి ఎన్ని సిలిండర్లు ఉపయోగిస్తున్నారు అని కలెక్టర్ వంట చేసే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు...మెనూ ప్రకారం భోజనం అందించాలని కలెక్టర్ సూచించారు. అయోడిన్ సాల్ట్ ఉపయోగించకుండా రాక్ సాల్ట్ ను ఉపయోగిస్తూ ఉండడాన్ని గమనించి ఎందుకు రాక్ సాల్ట్ ఉపయోగిస్తున్నారని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆరా తీశారు.. ఉపాధ్యాయులు స్పందిస్తూ కాంట్రాక్టర్ లు ఇదే ఇస్తున్నారని కలెక్టర్ కి వివరించగా, అయోడిన్ సాల్ట్ ను మాత్రమే ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న సాల్ట్ ను టెస్ట్ చేయించాలని కలెక్టర్ కర్నూల్ ఆర్డీఓ ను ఆదేశించారు. విద్యాలయానికి ఎంట్రీ అయ్యే వద్ద మెట్లు పగిలిపోయి ఉన్నాయని, వాటిని మరమ్మతులు చేయించకుండా అలాగే ఉంటే పిల్లలు కింద పడే అవకాశం ఉందని, వెంటనే ఎంట్రీ వద్ద మెట్లను మరమ్మతులు చేయించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు.. అదే విధంగా పాఠశాల ఆవరణంలో ఉన్న బోర్ ఉన్న ప్రదేశంలో పరిశుభ్రత లేదని, పరిశుభ్రతను పాటించాలని కలెక్టర్ ఆదేశించారు..అదే విధంగా స్కూల్ కు వెళ్ళే రోడ్ మట్టి రోడ్డు కావడంతో, రోడ్డు మంజూరు చేస్తామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఎంపిడిఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, సి. బెలగల్ ఎంపిడిఓ రాణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పాపం.. గంగరాజు...

## ఒక్కరితో పెళ్లికైనా అనుమతి ఇవ్వండి

అనంతపురం, ఏప్రిల్ 10, శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి.సాధారణంగా వివాహంఅనేది ఒక యజ్ఞం లా మారిపోయింది. సరైన అమ్మాయి దొరకక చాలామంది అబ్బాయిలు సతమతమవుతుంటారు. పెళ్లి చేసుకునేందుకు చాలా రకాలుగా ఇబ్బంది పడుతుంటారు. సంబంధాలు చూస్తూ చూస్తూ చివరకు విసిగిపోయిన వారు ఉంటారు. కానీ ఓ యువకుడికి మాత్రం అరుదైన అవకాశం దక్కింది. అలా సృష్టించుకున్నాడు ఆయన ఆ అవకాశం. ఏకంగా ఇద్దరు యువతులతో పెళ్లికి రెడీ అయిపోయాడు. అయితే ఆ ఇద్దరు యువతులు కూడా అక్కాచెల్లెళ్లు కావడం మరీ విశేషం. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లి కి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్బల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10న గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఖరారు చేశారు. వారి వివాహానికి సంబంధించి పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి.. లక్కీ చాన్స్ కొట్టేసాడు అంటూ కామెంట్లు కూడా వచ్చాయి. అయితే ఈ క్రమంలో సోషల్ మీడియా ద్వారా ఈ విషయం పోలీసుల వరకు వెళ్ళింది. దీంతో పోలీసు విచారణలో అడ్డంగా బుక్కయ్యాడు సదరు వరుడు. ఆ ఇద్దరూ అక్కా చెల్లెళ్లు అని తేలగా.. మైనర్లు అని పోలీసులు గుర్తించారు. ఆ వివాహాలను నిలిపివేయించారు. సదరు యువకుడితో పాటు కుటుంబ సభ్యులను పిలిచి పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చారు. మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దీంతో ఆ పెళ్లిని నిలిపివేశారు.అయితే ఈ ఇద్దరు యువతులు అక్కా చెల్లెళ్లు కావడం విశేషం. అందులో ఒకరికి పదహారేళ్లు , మరొకరికి 15 ఏళ్లు ఉన్నాయని తెలిసింది. వెంటనే అధికారులు ఇరువైపులా తల్లిదండ్రులను, కళ్యాణ మండపం నిర్వాహకుడిని పోలీస్ స్టేషన్ కు పిలిచి మాట్లాడారు. అయితే ఇద్దరితో కాకపోయినా.. ఒకరితోనైనా పెళ్లి చేసేందుకు అనుమతించాలని వారు కోరారు. కానీ ఇద్దరు మైనర్లు కావడంతో అధికారులు నిరాకరించారు. చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే వచ్చే సమస్యలను వారికి వివరించారు. అయితే ఒక్క యువకుడికి ఇద్దరు అక్కచెల్లెళ్లను వివాహం జరిపించేందుకు సిద్ధపడడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడం లేదు. అయితే కేవలం వెడ్డింగ్ కార్డు వైరల్ కావడంతోనే ఈ పెళ్లి నిలిచిపోయింది. లేకుంటే సదరు యువకుడు పెళ్లి చేసుకోవడం? డ్యూయెట్లు పాడుకోవడం జరిగిపోయేది.

# పీ4 పథకంతో కుటుంబాల దత్తత

విజయవాడ, ఏప్రిల్ 10, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా థింక్ ట్యాంక్ ను ఏర్పాటు చేసుకుంటారు. వారు అనేక రకాలుగా ఆలోచించి ఇటు ఓటు బ్యాంకు పెరిగి రాజకీయంగా పార్టీ బలోపేతం అవ్వడమే కాకుండా చంద్రబాబు పాలనకు మంచి మార్కులు జనంలో పడేలా అన్ని రకాలుగా ఆలోచించి తగిన పథకాలను రూపొందిస్తారు. థింక్ ట్యాంక్ రూపొందించిన వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే చంద్రబాబు అందిపుచ్చుకుంటారు. అందులో నుంచి ఈ ఏడాది వచ్చిందే పీ4 పథకం. పేదరిక నిర్మూలన కోసం ఈ పథకాన్ని తెచ్చారు. సంపన్నులు పది శాతం ఉంటే పేదరికం ఎక్కువ శాతం ఉంది కాబట్టి వారిని ఆదుకునేందుక ఈ పథకాన్ని తెచ్చారు.మొన్న ఉగాది నాడు పీ4 పథకాన్ని చంద్రబాబు నాయుడు అమరావతిలో ప్రారంభించారు. అయితే ఆశించిన రీతిలో ఇప్పటి వరకూ పెద్దగా రెస్పాన్స్ రాకపోవడంతో చంద్రబాబు పీ4 పథకానికి సంపన్నులు ఆకట్టుకునేలా చర్యలు తీసుకునేందుకు ప్రజాప్రతినిధులతో పాటు తనకు సుదీర్ఘకాలం నుంచి సహకారం అందిస్తూ వస్తున్న పారిశ్రామిక వేత్తలకు అప్పగించారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నాటికి కనీసం ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకోసం ఆన్ లైన్ ద్వారా సంపన్నులు నేరుగా పేదలను ఆదుకునేలా అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు.నియోజకవర్గాల వారిలో ప్రధానంగా సంపన్నులను గురించి పీ4 పథకానికి సాయం అందించేందుకు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా తమ వంతుగా ప్రయత్నం చేయాలని కోరారు. ఇది ఒక ఛాలెంజ్ గా తీసుకోవాలని ప్రజాప్రతినిధులను ఆదేశించారు. వచ్చే ఉగాది పండగ నాటికి ఎంత మేర బంగారు కుటుంబాలకు లబ్ది జరిగింది? సంపన్నుల పేర్లతో పాటు పారదర్శకంగా వివరాలను వెల్లడించి ఈ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేలా అవసరమైన చర్యలు సత్వరం ప్రారంభించాలని గట్టిగా కోరారు. ఒక పథకం విజయవంతం కావాలంటే తొలుత మనం శ్రమించాలని, తర్వాత పథకం దానంతట అదే విస్తృతంగా డెవెలెప్ అవుతుందని చంద్రబాబు గట్టిగా నమ్ముతున్నారు.ముఖ్యంగా పేదరికంలో మగ్గుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని బంగారు కుటుంబాల కింద ఎంపిక చేస్తే వారు కూడా పార్టీ జెండా దించకుండా మరింతగా రాజకీయంగా ఉపయోగపడతారని చంద్రబాబు వేస్తున్న అంచనాలు వర్క్ అవుట్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. దీంతో పాటు వచ్చే ఏడాది కూడా మరో కొత్త పథకంతో జనం ముందుకు రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే చంద్రబాబు థింక్ ట్యాంక్ నాలుగైదు పథకాలకు రూపకల్పన చేసినట్లు సమాచారం. వాటిలో వర్క్ అవుట్ అయ్యేవి మాత్రమే కాకుండా ప్రభుత్వంపై భారం పడకుండా ప్రజలు ఎక్కువ శాతం మంది లబ్ది పొందేలా మరొక కొత్త పథకాన్ని చంద్రబాబు తెచ్చేయోచనలో ఉన్నారు.

# రాష్ట్రంలో పకడ్బందీగా భూసర్వే

అమరావతి,జాతీయ సర్వే దినోత్సవం సందర్భంగా భూయజమానులకు, సర్వే శాఖ ఉద్యోగులకు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో రీ సర్వే ప్రతిష్టాత్మకంగా సాగుతోంది. ఈ సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగులు, అధికారులకు నా అభినందనలు. రైతుల, భూ యజమానుల హక్కులను రక్షించేవిధంగా పొలం గట్ల పైన తిరుగుతూ సర్వే ఉద్యోగులు కష్టపడుతున్నారు. గత ప్రభుత్వం రీ సర్వేను భ్రష్టు పట్టించింది. తప్పుల తడకగా నిర్వహించింది. మా ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. రీ సర్వేను ఎంతో పకడ్బందీగా చేస్తున్నాం. అందులో సర్వే శాఖ ఉద్యోగులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.

# రోజా సీక్రెట్ మీటింగ్ పై రచ్చ

## రెండు పార్టీల్లోనూ ప్రచారం

తిరుపతి, ఏప్రిల్ 10, ఆర్కే రోజా. మాజీ మంత్రి. వైసీపీ మౌత్ ఫీస్. పాలిటిక్స్‌లోనూ ఖబర్దస్త్ కామెడీ చేస్తుంటారు. గతంలో వైసీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజకీయమంతా రోజా చుట్టూనే తిరిగింది. అసెంబ్లీలోనూ ఓవరాక్షన్ చేశారు. ఆనాటి స్పీకర్ కోడల.. ఆమెను ఏడాదికిపైగా సభ నుంచి సస్పెండ్ చేశారు. ఫైర్ బ్రాండ్ లీడర్‌గా ఆ రోజుల్లో ఓ వెలుగు వెలిగారు. కానీ, ఈసారి మాత్రం సీన్ మారింది. దారుణ పరాజయంతో ఇంటికే పరిమితమవుతున్నారు. రాజకీయాల్లో యాక్టివ్‌గా లేరు. మీడియా ముందుకూ రావట్లేదు. ఆమెను టన్నుల్లో భయం వెంటాడుతోందని అంటున్నారు.అరెస్టుల లిస్టులో బోరుగడ్డ, పోసాని, వల్లభనేనిల తర్వాత.. పెద్దిరెడ్డి, కొడాలి, పేర్ని, అంబటి, రోజాల పేర్లే వినిపిస్తున్నాయి. కొడాలి హాస్పిటల్‌లో ఉండటంతో ప్రస్తుతానికి కాస్త రిలాక్స్. పేర్నికి ఆల్రెడీ ఉచ్చు బిగిసింది. పెద్దిరెడ్డి, అంబటి, రోజాల కోసం వేట మొదలైంది. ఇదే ఇప్పుడు రోజమ్మను టెన్షన్‌కు గురి చేస్తోందని అంటున్నారు. తన అరెస్ట్ పక్కా అని ఫిక్స్ అవడంతో.. ఆకులు పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. టీడీపీలో ఉన్న పాత పరిచయాలను కొత్తగా వాడేసుకుంటున్నారట. చంద్రబాబు కేబినెట్‌లో కీలక పోస్టులో ఉన్న ఓ మంత్రితో ఇటీవల రోజా రహస్యంగా సమావేశమయ్యారని తెలుస్తోంది. రాయలసీమకు చెందిన ఆ మంత్రిని రోజా విజయవాడలో కలిశారట. ఇదే అంశం ఇప్పుడు ఇటు టీడీపీలో, అటు వైసీపీలో కలకలం రేపుతోంది.రోజా మంత్రిగా ఉన్నప్పుడు ఆడుదాం ఆంధ్ర పేరుతో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయి. ఆడుదాం ఆంధ్రపై పూర్తిస్థాయిలో విచారణ జరుపుతామని మంత్రి రాంప్రసాద్ ప్రకటించారు. పక్కా ఆధారాలు ఉన్నాయని రేపో, మాపో ఆర్కే రోజా అరెస్ట్ అంటూ ప్రచారమూ జరుగుతోంది. ఇలాంటి టైమ్‌లో ఓ మంత్రితో



రోజా సీక్రెట్ మీటింగ్ అందుకోసమేనా? విచారణ నుంచి తప్పించుకోవడానికేనా? ఆ మంత్రితో లాబీయింగ్ చేస్తున్నారా? అందుకు చంద్రబాబు, లోకేశ్‌లు ఒప్పుకుంటారా?లోకేశ్ రెడ్‌బుక్ టాప్‌లిస్ట్‌లో ఉన్న రోజాను.. ఆ మంత్రి ఎందుకు కలిశారంటూ టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్, పవన్‌లపై రోజా చేసిన కామెంట్స్ గుర్తులేవా? అప్పుడే మర్చిపోయారా? ఆమెతో భేటీ కావాల్సిన అవసరం ఏముంది? అంటూ మండిపడుతున్నారు. మేటర్ చంద్రబాబు దృష్టికి కూడా వెళ్లిందని.. ఆయన సైతం వాళ్ల భేటీపై సీరియస్‌గా ఉన్నారని తెలుస్తోంది. త్వరలోనే ఆ మంత్రిని పిలిపించి మందలించే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారుటీడీపీలోనే కాదు.. అటు వైసీపీ నేతలు కూడా రోజా తీరుపై ఫైర్ అవుతున్నారు. ఓ వైపు అధికార పార్టీపై తమ అధినేత తీవ్రంగా పోరాడుతుంటే.. ఆ మంత్రితో రోజా రహస్య సమావేశాలు ఏంటని ప్రశ్నిస్తున్నారు. మిగతా మాజీ మంత్రులు తమపై నమోదవుతున్న కేసులపై పోరాడుతుంటే.. రోజా మాత్రం ఇలా నరెండర్ కావడం పార్టీకి తలవొంపులని మండిపడుతున్నారు. ఎవరు ఏమనుకుంటున్నా.. రోజా మాత్రం కేసుల నుంచి ఎలాగైనా బయటపడాలని గట్టిగా ఫిక్స్ అయినట్టు తెలుస్తోంది. అక్రమ కేసులకు భయపడబోమని ప్రెస్‌మీట్‌లలో మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూనే? మరోవైపు తన రాజకీయ అనుభవమంతా ఉపయోగించి.. రహస్య మంత్రాంగంతో ఎలాగైనా చిక్కుల్లో చిక్కుకోకుండా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నారు.

# అమరావతి 2 హైదరాబాద్.. 4 అవర్స్

విజయవాడ, ఏప్రిల్ 10, ఏపీ విషయంలో కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. గతానికి భిన్నంగా తెలుగు రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తోంది. రాష్ట్ర విభజన సమయంలో పెండింగ్లో ఉన్న అంశాలకు పరిష్కార మార్గం చూపుతోంది. అందులో భాగంగా ఢిల్లీ కేంద్రంగా కీలక నిర్ణయాలకు రూపకల్పన జరుగుతోంది. తాజాగా ఏపీ రాజధాని అమరావతి నుంచి తెలంగాణ రాజధాని హైదరాబాద్ వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ దూరం తగ్గనుంది. దాదాపు నాలుగు గంటల వ్యవధిలోనే గమ్యానికి చేరుకునే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన జరిగి దాదాపు 11 సంవత్సరాలు అవుతోంది. గతంలో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో చాలా రకాల విభజన సమస్యలకు పరిష్కారం దొరకలేదు. వాటన్నింటికీ ఇప్పుడు మోక్షం కల్పిస్తోంది ఎన్డీఏ ప్రభుత్వం..రాష్ట్ర విభజనసమయంలో చాలా రకాల అంశాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా రవాణాకు సంబంధించి ప్రాజెక్టులు మంజూరుకు నిర్ణయించారు. కానీ వాటి విషయంలో ఎటువంటి కదలిక లేకపోయింది. అయితే ఇప్పుడు అమరావతి- హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే కి పచ్చ జెండా ఊపింది కేంద్రం. ఈ మేరకు డిపిఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని హోం శాఖను ఆదేశించింది. అదేవిధంగా త్వరలో అమరావతి రింగ్ రోడ్డు ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. మరోవైపు తెలంగాణలో ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ మొదలైంది. బిపిఆర్ కార్యరూపం దాల్చితే.. రెండు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణం కేవలం నాలుగు గంటలు మాత్రమే.అమరావతి రాజధాని విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటూ వస్తోంది. ఇప్పటికే బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. మరోవైపు రోడ్డు కం రైల్వే ప్రాజెక్టులకు సైతం గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వస్తోంది. ముఖ్యంగా రాజధానిని అనుసంధానం చేస్తూ రైల్వే ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది కేంద్రం. మరోవైపు ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటును పరిశీలించాలని పెట్రోలియం శాఖను కేంద్రం ఆదేశించింది. విశాఖ, విజయవాడ, హైదరాబాద్, కర్నూలు క్యారిడార్ల ఏర్పాటును రైల్వే శాఖ పరిశీలించనుంది. పలు సమస్యల పరిష్కారానికి పలు శాఖలకు హోం శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే పెట్రోలియం రంగంలో అవకాశాలు వినియోగించుకోవడంలో ఏపీ ముందంజలో ఉందని కేంద్రం చెబుతోంది.. గతంలో రెండు సార్లు ఎన్డీఏ అధికారంలోకి వచ్చింది. 2014లో తొలిసారిగా ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ అధికారంలోకి రాగా.. టిడిపి కీలక భాగస్వామిగా ఉంది. ఏపీలో అధికారంలో ఉంది కూడా. అయితే రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో అప్పట్లో కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. 2019లో మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చారు. అయితే అప్పట్లో జగన్ ఏపీలో అధికారంలోకి రాగలిగారు. అప్పుడు కూడా రాష్ట్రానికి కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు టిడిపి సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చింది ఎన్డీఏ. ఏపీకి ఎనలేని ప్రాధాన్యం ఇస్తుండడం ఇప్పుడు విశేషం. ఏపీ, తమిళనాడు మధ్య ముఖ్యమైన రైల్వేలైన్‌కు సంబంధించి కీలక ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రూ.1,332 కోట్లతో తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టుకు ఓకే చెప్పింది. రాయలసీమలో ముఖ్యంగా తిరుపతి నుంచి పాకాల చాలా ముఖ్యమైన రైల్వే లైన్‌గా మారిపోయింది. ఇప్పటికీ అక్కడ సింగిల్ లైన్ ట్రాక్ మాత్రమే ఉండడంతో రవాణాపరంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆ మార్గంలో ప్రయాణించే ప్రజలు. అలాగే ఎక్కువ రైళ్లను నడపడానికి కూడా సింగిల్ ట్రాక్ అనేది ఇబ్బందికరంగా మారింది. అలాగే పాకాల నుంచి కాట్పాడి వెళ్లే లైన్ పరిస్థితి అంతే. ప్రజారవాణా మాత్రమే కాకుండా సరుకు రవాణాకు కూడా ఇది చాలా ముఖ్యమైన లైన్. ఇప్పుడు తిరుపతి

నుంచి పాకాల మీదుగా కాట్పాడి వరకు రైల్వే లైన్ డబ్బింగ్ చేయబోతున్నారు. దీనితో ఆ మార్గంలో రైల్వే రవాణాకు సంబంధించిన కష్టాలు తీరబోతున్నాయితిరుపతి నుంచి కాట్పాడి వరకూ డబ్లింగ్ పనులకు ఆమోదం తెలపడంతో ప్రధానమంత్రి మోదీ, రైల్వే మంత్రి వైష్ణవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. టెంపుల్ టూరిజాన్ని ప్రోత్సహిస్తూ, రైలు-రోడ్డు కనెక్టివిటీ మెరుగుపరిచేందుకు కేంద్రప్రభుత్వం కీలక అడుగు వేసిందనీ తిరుపతి?పాకాల?కాట్పాడి రైల్వే లైన్‌ను డబుల్ ట్రాక్‌గా అభివృద్ధి చేసేందుకు రూ.1,332 కోట్లతో ప్రాజెక్టుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపడం చాలా సంతోషాన్ని కలిగించిందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారుఈ లైన్ డబ్లింగ్ వల్ల ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి తిరుపతికి వచ్చే భక్తులకు ప్రయాణం మరింత వేగవంతం, సౌకర్యవంతం కానుందని చెప్పిన మంత్రి అభిప్రాయపడ్డారు. విద్యా, వైద్య అవసరాల కోసం వెల్లూరుకు వెళ్లే ప్రయాణికులకు కూడా గొప్ప వరం కానుందని అన్నారు. ఏడాదికి 4 మిలియన్ టన్నుల వరకూ సరుకు రవాణా చేయడానికి ఈ రైల్వే ప్రాజెక్ట్ తోడ్పడనుంది. రాష్ట్రంలోని ఎలక్ట్రానిక్ సిమెంట్, స్టీల్ రంగాలకు మరింత చేయూతనివ్వబోతుందని పారిశ్రామిక వర్గాలు చెబుతున్నాయి. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమైతే పలు ప్రాంతీయ అభివృద్ధి పనులు వేగం పుంచుకుంటాయని, స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు డబుల్ ఇంజన్ పాలన విజయాన్ని ప్రతిబింబిస్తోందని కూటమి నేతలు చెబుతున్నారు.

# సత్యవేడు పంచాయితీ తీరేదెన్నడూ...

తిరుపతి, ఏప్రిల్ 10, చిత్తూరు జిల్లా సత్యవేడు నియోజకవర్గ టీడీపీ పంచాయితీ ఇప్పట్లో తేలేలా కనిపించడంలేదు. గతంలో వీడియోలతో అడ్డంగా బుక్ అయిన టిడిపి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంపై పార్టీ అధిష్టానం బహిష్కరణ వేటు వేయడంతో?అక్కడ పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారిందట. అయితే ఎమ్మెల్యే ఆదిమూలం మాత్రం ఇవాళో..రేపో తనపై విధించిన బహిష్కరణ వేటును ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.అందుకే పార్టీ కార్యక్రమాల్లో తనకు తానుగా పాల్గొంటున్నారన్న చర్చ జరుగుతోంది. కానీ పార్టీ క్యాడర్లో మాత్రం తీవ్ర అయోమయం కొనసాగుతోందట. ఎమ్మెల్యే ఆదిమూలం నాయకత్వంలో పనిచేయాలో, వద్దో ఎటూ తేల్చుకోలేక పార్టీ కేడర్ సతమతమవుతోందన్న టాక్ విన్పిస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పంచాయితీ ఏంటో మీరే చూడండి.సీఎం చంద్రబాబు సొంత జిల్లాలోని సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి గందరగోళంగా మారింది. పదేళ్ల తర్వాత మొన్నటి ఎన్నికల్లో సత్యవేడు నియోజకవర్గాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. అయితే ఆ ఆనందం ఎక్కువసేపు నిలవలేదు. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఓ మహిళతో వీడియోలో కనిపించి అడ్డంగా బుక్కయ్యారు. దీంతో నియోజకవర్గంలో వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన టిడిపి అధిష్టానం..ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఆదిమూలాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందన్న టాక్ జిల్లా రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది.సత్యవేడు నియోజకవర్గం నుంచి 2019 ఎన్నికల్లో వైసీపీ తరపున ఆదిమూలం ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2024 ఎన్నికలకు ముందు ఆయనకు వైసిపి అధిష్టానం సత్యవేడు అసెంబ్లీ టికెట్ కాకుండా తిరుపతి ఎంపీ స్థానం కేటాయించడంతో ఆయన అలక బూనారు. తిరుపతి ఎంపీగా పోటీ చేయడం ఇష్టంలేక ఏకంగా పార్టీనే వదిలి టిడిపిలో చేరారు. టిడిపి నుంచి సత్యవేడు ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఈ వ్యవహారం తర్వాత సత్యవేడు నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. త్వరలోనే కొత్త ఇంచార్జిని నియమిస్తామని పార్టీ అధిష్టానం ప్రకటించినా?ఇప్పటివరకు అది కార్యరూపం రూపం దాల్చలేదు. దీంతో ఎవరి నాయకత్వంలో పనిచేయాలో తెలియక సత్యవేడు తెలుగు తమ్ముళ్లు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు.ఇదిలా ఉండే, పార్టీ వేటు తర్వాత కొద్దిరోజుల పాటు కేవలం ఇంటికే పరిమితం అయిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఇప్పుడు ఒక్కసారిగా యాక్టివ్ అయ్యారట. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు అడపాదడపా పార్టీ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారట. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ జిల్లాకు వచ్చిన ప్రతిసారి ఎయిర్ పోర్టులో వారిని కలుస్తున్నారని తెలుగు తమ్ముళ్లలో టాక్ విన్పిస్తోంది. త్వరలోనే తనపై విధించిన బహిష్కరణ వేటు ఎత్తివేస్తారనే ధీమాతో ఉన్నారట.ఈ విషయంలో పార్టీ అధిష్టానంలో మాత్రం ఇంకా ఊగిసలాటే కనిపిస్తుందన్న వాదన విన్పిస్తోంది. ఎమ్మెల్యే ఆదిమూలంపై ఇంకా సస్పెన్షన్ వేటును కొనసాగిస్తూనే ఉంది. ఈ వ్యవహారం ఇలా ఉంటే సత్యవేడు టిడిపి నేతలు మాత్రం ఇదెక్కడి తలనొప్పి అంటూ తలలు పట్టుకుంటున్నారంట. పనుల కోసం ఎమ్మెల్యే వద్దకు వెళ్లాలా, వద్దా అని తేల్చుకోలేకపోతున్నారని సమాచారం. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ను సైతం నియమించకపోవడంతో ఇక్కడ అంతా గందరగోళ వాతావరణమే కన్పిస్తోంది. ఎవరినో ఒకరిని ఇన్చార్జ్ గా అయినా వేయండి లేదా ఆదిమూలంపై సస్పెన్షన్ను ఎత్తివేయండి అంటూ సత్యవేడు తెలుగు తమ్ముళ్లు నిలదీస్తున్నారని సమాచారం.ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీ నుంచి సస్పెండ్ కావడంతో బయట వ్యక్తుల అజమాయిషీ నియోజకవర్గంలో పెరిగిందని అక్కడి తెలుగు తమ్ముళ్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారట. గంగా ప్రసాద్ అనే సీనియర్ టిడిపి నేత పార్టీ తరపున నియోజకవర్గానికి పెద్దదిక్కుగా ఉంటున్నారట.

# కొత్త డీజీపీ ఎవరు...

విజయవాడ, ఏప్రిల్ 10, ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. ఒకవైపు పాలనను సజావుగా ముందుకు తీసుకెళ్తూనే కీలక నియామకాలు చేపడుతోంది. అందులో భాగంగా త్వరలో రాష్ట్రానికి కొత్త డీజీపీని నియమించనుంది. అందుకు సంబంధించి కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రస్తుత డిజిపి గా ఉన్న హరీష్ కుమార్ గుప్తా ఈ యాడాది ఆగస్టు 2న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో కొత్త డిజిపి ఎవరన్న చర్చ తెరమీదకి వస్తోంది. డీజీపీగా చాలామంది సీనియర్ ఐపీఎస్ అధికారుల పేర్లు వినిపిస్తున్నాయి. కానీ రాష్ట్ర ప్రభుత్వ సిఫారసు మేరకు మాత్రమే డిజిపి ఎంపిక ఉంటుంది. ఓ 12 మంది సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్లు డీజీపీ పోస్ట్ కోసం పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.సీనియర్ ఐపీఎస్ అధికారులను డీజీపీలుగా ఎంపిక చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాబితాలో మాదిరెడ్డి ప్రతాప్ ఉన్నారు. ఆయన 1991 బ్యాచ్కు చెందిన ఐపీఎస్ అధికారి. ఆ తరువాత స్థానంలో పీఎస్ఆర్ ఆంజనేయులు ఉన్నారు. ఆయన 1992 బ్యాచ్ కు చెందిన అధికారి. అటు తరువాత రాజేంద్రనాథ్ రెడ్డి తో పాటు నలిని ప్రభాత్ కూడా ఉన్నారు. 1993 బ్యాచ్ కు చెందిన అధికారులు సైతం డీజీపీ పోస్టుల కోసం ఎదురుచూస్తున్నారు. మహేష్ దీక్షిత్, అమిత్ గార్గ్, పీవీ సునీల్ కుమార్, విశ్వజిత్, రవిశంకర్ అయ్యానార్, బాలసుబ్రమణ్యం, కృపా నందు త్రిపాఠి ఉన్నారు. ఇందులో ఒకరికి డిజిపి పోస్ట్ ఖాయం.హరీష్ కుమార్ గుప్తా డిజిపి గా కొనసాగింపు ఉండదని అధికారిక వర్గాలు చెబుతున్నాయి. అందుకే ముందుగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ 12 మందితో కూడిన సీనియర్ అధికారుల జాబితాను కేంద్ర ప్రభుత్వానికి పంపనుంది. అయితే కేవలం ముగ్గురు పేర్లనే ప్రతిపాదించనుంది. అందులో ఒక్కరిని కేంద్రం ఎంపిక చేయనుంది. వారే ఈ రాష్ట్రానికి కొత్త డిజిపి. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి సర్కార్ ఈ సాంప్రదాయానికి తిలోదకాలు ఇచ్చింది అన్న విమర్శ ఉంది. ఎక్కడో జాబితాలో 12వ పేరుగా ఉన్న రాజేంద్రనాథ్ రెడ్డిని తెచ్చి సుదీర్ఘకాలం డిజిపిగా బాధ్యతలు అప్పగించింది.అయితే చంద్రబాబు సర్కార్ మాత్రం మాదిరెడ్డి ప్రతాప్ పేరును పరిగణలోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆయన 1991 బ్యాచ్ కు చెందిన ఐపీఎస్ అధికారి. 2026 జూలై 1న పదవీ విరమణ చేస్తారు. సమర్థవంతమైన అధికారిగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. మాదిరెడ్డి ప్రతాప్ విషయంలో సీఎం చంద్రబాబు సైతం సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# స్పోర్ట్స్ న్యూస్

## 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్.. ఆరు జట్లతో టీ20 ఫార్మాట్




న్యూఢిల్లీ: 2028 సంవత్సరంలో లాస్ ఏంజిల్స్‌లో జరగనున్న ఒలింపిక్స్ క్రీడల్లో .. క్రికెట్‌ను ప్రవేశపెడుతున్నారు. ఆ మెగా ఈవెంట్‌లో మహిళల, పురుషులకు చెందిన ఆరేసి జట్లు పాల్గొననున్నాయి. దీన్ని ఒలింపిక్ కమిటీ బుధవారం కన్ఫర్మ్ చేసింది. దాదాపు శతాబ్దం కాలం నుంచి ఒలింపిక్స్‌లో క్రికెట్ లేదు. చివరిసారి 1900వ సంవత్సరంలో పారిస్‌లో జరిగిన క్రీడల్లో క్రికెట్ ఆడారు. అప్పుడు బ్రిటన్, ఫ్రాన్స్ జట్ల మధ్య రెండు రోజుల మ్యాచ్ జరిగింది. టీ20 ఫార్మాట్‌లో ఆరు జట్లతో క్రికెట్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. మహిళల, పురుషుల విభాగాల్లో క్రికెట్ ఆడనున్నారు. ప్రతి విభాగంలోనూ 90 మంది అథ్లెట్ల కోటాను నిర్ధారించారు. ప్రతి జట్టు 15 మంది సభ్యుల బృందాన్ని ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ క్రికెట్ మండలిలో మొత్తం 12 పూర్తి సభ్యత జట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇంగ్లండ్, ఇండియా, ఐర్లాండ్, న్యూజిలాండ్, పాకిస్థాన్, సౌతాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీ, జింబాబ్వే దేశాలు ఉన్నాయి. వీటితో పాటు 94 అసోసియేట్ సభ్య దేశాలు ఉన్నాయి.ప్రస్తుతం టీ20 ఫార్మాట్‌లో పురుషుల విభాగంలో ఇండియా, మహిళల విభాగంలో న్యూజిలాండ్ ప్రపంచ విజేతలుగా ఉన్నాయి. ఈవెంట్ ప్రోగ్రామ్‌ను, అథ్లెట్ కోటాను .. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డు ఆమోదం తెలికింది. లాస్ ఏంజిల్స్‌లో జరిగే క్రీడల్లో కొత్తగా అయిదు ఆటలకు అవకాశం కల్పించారు. క్రికెట్‌తో పాటు బేస్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, లాక్రోసీ, స్క్వాష్‌లకు అవకాశం ఇచ్చినట్లు చెప్పారు. క్రికెట్ మ్యాచ్‌లు జరిగే వేదికలను ఇంకా కన్ఫర్మ్ చేయలేదు. ఒలింపిక్స్ సమీపిస్తున్న సమయలో షెడ్యూల్‌ను ప్రకటించనున్నట్లు చెప్పారు.

## బీసీసీఐ చెత్త నిర్ణయం.. సీఎస్కే, ముంబయికి శాపం!!

ఐపీఎల్ 2025లో అగ్ర జట్లు అయిన చెన్నై సూపర్ కింగ్స్, ముంబయి ఇండియన్స్ పేలవ ప్రదర్శన కొనసాగిస్తూ.. విమర్శలను అందుకుంటున్నాయి. ఇప్పటివరకు ఆడిన ఐదు మ్యాచుల్లో నాలుగింటిలో ఓడి పాయింట్ల పట్టికలో 8,9 స్థానంలో నిలిచాయి. ఈ నేపథ్యంలో ఫ్యాన్స్.. ఈ రెండు బడా జట్లు ఇలాంటి చెత్త ప్రదర్శన చేయడానికి, బలహీనపడటానికి కారణం బీసీసీఐ అంటూ నిందిస్తున్నారు. అందుకు గల కారణాలు వివరిస్తున్నారు.సీఎస్కే,




ముంబయి.. లీగ్ చరిత్రలో చెరో ఐదు టైటిళ్లతో అత్యధిక ట్రోఫీలు అందుకున్న జట్లుగా కొనసాగుతున్నాయి. గత ఐదేళ్లలో(2021,2023)సీఎస్కే రెండు ట్రోఫీలను ముద్దాడగా.. ముంబయి ఒక్క టైటిల్ కూడా గెలవలేదు. చివరిసారిగా 2020లో విజేతగా నిలిచింది. ఇక 2021 నుంచి చూస్తే ఆ సీజన్ లో సీఎస్కే టైటిల్ సాధిస్తే.. ముంబయి ఇండియన్స్ ఐదో స్థానంలో ఉండి, ప్లే ఆఫ్స్ కు కూడా చేరుకోలేదు. 2022లో మరో రెండు కొత్త జట్లు రావడంతో మొత్తం 10 అయ్యాయి. ఆ సీజన్ లో సీఎస్కే 9, ముంబయి 10వ స్థానంలో నిలిచాయి. 2023లో మళ్లీ సీఎస్కే గెలవగా, ముంబయి ప్లే ఆఫ్స్ కు చేరి, నాలుగో స్థానంతో ముగించింది. 2024లో సీఎస్కే, ముంబయి 5,10 స్థానాల్లో నిలిచారు. అంటే ముంబయి గత నాలుగేళ్లలో ఒక్కసారి మాత్రమే ప్లే ఆఫ్స్ చేరింది.అయితే సీఎస్కే, ముంబయి బలమైన జట్లు అయినప్పటికీ.. ఈ సీజన్‌లో ఆ జట్లు నిరాశపరచడానికి బీసీసీఐ తీసుకున్న నిర్ణయమే అని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. బీసీసీఐ మెగా ఆక్షన్ నిర్వహించడం ఓ కారణమని చెబుతున్నారు. పైగా, రెండు కొత్త జట్లను(లక్నో, గుజరాత్) చేర్చడం కూడా మరో కారణమని అంటున్నారు. “ఈ మెగా వేలం.. సీఎస్కే, ముంబయి జట్లపై కాస్త ప్రభావం చూపుతుంది. అప్పటివరకు తమకు కావాల్సిన పలువురు ప్లేయర్లు, ట్రైన్ చేసిన బలమైన ప్లేయర్లు.. వేలంలో మరో జట్టుకు వెళ్లిపోతున్నారు. దీంతో ఈ రెండు జట్లలోని కీలక ఆటగాళ్ల కూడా.. ఇతర జట్లకు వెళ్లిపోతున్నారు. ఇక రెండు కొత్త జట్లను చేర్చడం వల్ల ప్రతిభావంతులైన ప్లేయర్లను కొనుగోలు చేయడంలోనూ కొరత ఏర్పడుతోంది. ఫైనల్ గా బీసీసీఐనే.. సీఎస్కే, ముంబయి ఇండియన్స్ జట్లను బలహీనులుగా మార్చింది” అంటూ పలువురు వ్యాఖ్యలు చేస్తున్నారు.

## కొంపముంచిన సంజూ.. రాజస్థాన్ రాయల్స్‌కు ఘోర పరాజయం!

ఐపీఎల్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జోరు కొనసాగుతోంది. వరుసగా నాలుగో విజయాన్ని ఆ జట్టు ఖాతాలో వేసుకుంది. రాజస్థాన్ రాయల్స్‌తో బుధవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల తేడాతో గెలుపొందింది. ప్రసిధ్ కృష్ణ(3/24) తీన్మార్ బౌలింగ్‌తో రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 217 పరుగులు చేసింది.సాయి సుదర్శన్(53 బంతుల్లో 8 ఫోర్లు, 3 సిక్సర్లతో 82) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. జోస్ బట్లర్(25 బంతుల్లో 5 ఫోర్లతో 36), షారూఖ్ ఖాన్(20 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 36), రాహుల్ తెవాటియా(12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 24 నాటౌట్) మెరుపులు మెరిపించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే(2/53), మహీష్ తీక్షణ(2/54)రెండేసి వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్(1/30), సందీప్ శర్మ(1/41) చెరో వికెట్ పడగొట్టారు.అనంతరం రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. సంజూ శాంసన్(28 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 41), షిమ్రాన్ హెట్‌మైర్(32 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52) మినహా అంతా విఫలమయ్యారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/24) మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్, అర్షద్ ఖాన్, కుల్వంత్ ఖేజ్రోలియా తలో వికెట్ తీసారు. రషీద్ ఖాన్(2/37), సాయి కిషోర్(2/20)లకు రెండేసి వికెట్లు దక్కాయి. సంజూ శాంసన్ వికెట్ ఈ మ్యాచ్‌కు టర్నింగ్ పాయింట్‌గా నిలిచింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకోవడం కూడా రాజస్థాన్ రాయల్స్‌కు నష్టం చేసింది.భారీ లక్ష్యచేధనలో రాజస్థాన్ రాయల్స్‌కు ఆదిలోనే గట్టి షాక్ తగిలింది. వరుస ఓవర్లలో యశస్వి జైస్వాల్(6), నితీష్ రాణా(1) పెవిలియన్ చేరారు. యశస్విని అర్షద్.. రాణాను సిరాజ్ పెవిలియన్ చేర్చాడు. రియాన్ పరాగ్‌తో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన సంజూ శాంసన్.. తనదైన షాట్లతో చెలరేగాడు. దాంతో పవర్ ప్లేలో రాజస్తాన్ రాయల్స్ 2 వికెట్లకు 57 పరుగులు చేసింది. మూడు సిక్స్‌లతో దూకుడుగా ఆడిన రియాన్ పరాగ్(26)ను కుల్వంత్ కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే ధ్రువ్ జురెల్(5)ను రషీద్ ఖాన్ ఔట్ చేయడంతో 68 పరుగులకే రాజస్థాన్ 5 వికెట్లు కోల్పోయింది.ఈ పరిస్థితుల్లో షిమ్రాన్ హెట్‌మైర్‌తో కలిసి సంజూ జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. 48 పరుగుల భాగస్వామ్యంతో క్రీజులో సెట్ అయిన ఈ జోడీని ప్రసిధ్ కృష్ణ విడదీసాడు. సంజూను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన శుభమ్ దూబే(1), జోఫ్రా ఆర్చర్(4) తీవ్రంగా నిరాశపరిచారు. ఓవైపు వికెట్లు పడినా మరోవైపు హెట్‌మైర్ చెలరేగాడు. 29 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.అయితే అతన్ని కూడా ప్రసిధ్ కృష్ణ పెవిలియన్ చేర్చడంతో రాజస్థాన్ ఓటమి ఖాయమైంది. మహీష్ తీక్షణ(5), తుషార్ దేశ్‌పాండే(3) తీవ్రంగా నిరాశపరిచారు. సందీప్ శర్మ(6 నాటౌట్) అజేయంగా నిలిచాడు. సంజూ శాంసన్‌తో పాటు హెట్‌మైర్, జోఫ్రా ఆర్చర్‌లను ఔట్ చేసి ప్రసిధ్ కృష్ణ రాజస్థాన్ రాయల్స్ పతనాన్ని శాసించాడు. అద్భుత ప్రదర్శనతో గుజరాత్ టైటాన్స్ అన్‌సంగ్ హీరోగా నిలిచాడు.టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్‌కు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. జోఫ్రా ఆర్చర్ స్టన్నింగ్ డెలివరీకి శుభ్‌మన్ గిల్(2) క్లీన్ బౌల్డ్ అయ్యాడు. జోస్ బట్లర్‌తో కలిసి సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించింది. దాంతో పవర్ ప్లేలో గుజరాత్ టైటాన్స్ వికెట్ నష్టానికి 56 పరుగులు చేసింది. అనంతరం మరింత దూకుడుగా ఆడిన ఈ జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. తీక్షణ బౌలింగ్‌లో సింగిల్ తీసి సాయి సుదర్శన్ 32 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.




## సంజూ శాంసన్‌కు 24 లక్షల జరిమానా..




అహ్మదాబాద్: రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ సంజూ శాంసన్‌కు 24 లక్షల జరిమానా వేశారు. ఐపీఎల్‌లో బుధవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్ రేటు కారణంగా ఆ ఫైన్ విధించారు. ఆ మ్యాచ్‌లో రాజస్తాన్ జట్టు 58 రన్స్ తేడాతో ఓడిపోయింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన నేపథ్యంలో ఆ జట్టుకు జరిమానా విధించారు. ఈ యేడాది ఐపీఎల్‌లో రెండోసారి ఆర్ఆర్ జట్టు స్లో ఓవర్ రేటుతో బౌలింగ్ చేసింది.చెన్నైతో జరిగిన మ్యాచ్ లో.. ఆర్ఆర్ స్టాండ్ ఇన్ కెప్టెన్ రియాన్ పరాగ్‌కు ఫైన్ పడ్డ విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో అతనికి 12 లక్షల ఫైన్ వేశారు. జట్టులోని ఇతర ఆటగాళ్లు, ఇంపాక్ట్ ప్లేయర్లకు ఆరు లక్షలు లేదా 25 శాతం మ్యాచ్ ఫీజులో కోత విధించనున్నారు. బ్యాటింగ్ , బౌలింగ్‌లో కొన్ని లోపాలు ఉన్నట్లు మ్యాచ్ ముగిసిన తర్వాత శాంసన్ తెలిపాడు. బౌలింగ్ టైంలో సుమారు 20 రన్స్ అదనంగా ఇచ్చినట్లు పేర్కొన్నాడు.తొలుత సాయి సుదర్శన్ (53 బంతుల్లో 82, 8ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీకి తోడు బట్లర్ (36), షారుఖ్‌ఖాన్(36) రాణించడంతో టైటాన్స్ 20 ఓవర్లలో 217/6 స్కోరు చేసింది. తుషార్ (2/53), తీక్షణ (2/54) రెండేసి వికెట్లు తీశారు. లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ 159 స్కోరుకు పరిమితమైంది. హెట్‌మైర్(32 బంతుల్లో 52, 4ఫోర్లు, 3సిక్స్‌లు), శాంసన్(41) రాణించినా లాభం లేకపోయింది. ప్రసిద్ధ్ కృష్ణ (3/24), సాయి కిషోర్(2/20).. రాయల్స్‌ను దెబ్బతీశారు.

## ఫ్రెండ్ అయినా - పగోడైనా అస్సలు వదలడు!!




స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై కేఎల్ రాహుల్ ప్రశంసల వర్షం కురిపించాడు. కోహ్లీ బరిలో ఉన్నంత వరకు ప్రత్యర్థి జట్లు ఒత్తిడిలోనే ఉంటాయని అన్నాడు. అతడి ఆత్మవిశ్వాసం, ఫోకస్, టీమ్‌పై అతడు చూపే ప్రభావం అద్భుతమని పేర్కొన్నాడు.రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ దిల్లీ క్యాపిటల్స్ పోరుకు రంగం సిద్ధమైన నేపథ్యంలో స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ‘కోహ్లీతో కలిసి ఆడటం లేదా కోహ్లీపై ఆడటంలో తేడా ఎలా ఉంటుంది?’ అని యాంకర్ అడగగా.. ఈ కామెంట్స్ చేశాడు. మరిన్ని ఆసక్తికర విషయాలు కూడా చెప్పాడు.”ఎక్కువగా పెద్ద తేడా ఏమీ ఉండడు. గెలిచినా ఓడినా.. అతనెప్పుడు ఒకేలా ఉంటాడు. అదే కసి, అదే ప్యాషన్ తో ఆడుతాడు. ఎప్పుడూ గెలవాలన్న కసితో, పోటీతత్వంతో ఆడతాడు. విరాట్ తో కలిసి ఆడితే అతడు ఎంత దూకుడుగా, కసిగా ఆడతాడో అర్థమవుతుంది. మనల్ని కూడా తన స్థాయికి తగ్గట్లు తీసుకెళ్తాడు. అతడు ప్రత్యర్థి జట్లపై చూపించే పవర్ అసాధారణం.””అతడి స్థాయిలోనే జట్టులోని ఆటగాళ్లంతా ఆడేలా ప్రేరేపించగలడు. మైదనం లోపల ఎంత ఫ్రెండ్ అయినా సరే, అతడు ప్రత్యర్థిగా ఆడుతున్నప్పుడు చాలా ఇంటెన్స్ గా ఉంటుంది. కోహ్లీ ప్రపంచ స్థాయి ఆటగాడు. విరాట్.. ఏ పరిస్థితిలోనైనా మ్యాచ్ గెలిపించగలడు. అతడు క్రీజ్‌లో ఉన్నంత వరకూ ఆట ముగియదు. ప్రత్యర్థి జట్టు ఒత్తిడిలోనే ఉంటుంది. కోహ్లీని ఎదుర్కోవడం అంత సులభం కాదు. అతడితో పోటీపడటం ఎంతో కష్టం.” అని కేఎల్ రాహుల్ చెప్పుకొచ్చాడు.

## 4 బంతుల్లో 4 వికెట్లు, డబుల్ హ్యాట్రిక్.. ఈ ప్రమాదకరమైన బౌలర్ గురించి తెలుసా?

భారత క్రికెట్‌లో రాణించాలంటే చాలా కష్టపడాలి. చాలా మంది గొప్ప ఆటగాళ్లు ఐపీఎల్‌లో ఆడుతున్నారు. చాలా మంది అనుభవజ్ఞులు బెంచ్‌పై కూర్చోవాల్సి వస్తోంది. గుజరాత్ టైటాన్స్ విషయంలో కూడా అలాంటిదే కనిపించింది. జట్టులోని ఆటగాళ్లలో ఒకరైన కుల్వంత్ ఖేజ్రోలియాకు ప్రారంభ మ్యాచ్‌లలో అవకాశం రాలేదు కానీ ఛాన్స్ వచ్చినప్పుడు రియాన్ పరాగ్‌ను ఔట్ చేయడం ద్వారా మ్యాచ్ గమనాన్ని మార్చాడు. రియాన్ పరాగ్ తాను ఔట్ కాలేదని నమ్మినప్పటికీ.. అంపైర్ నిర్ణయం ఆ బౌలర్‌కు అనుకూలంగా వచ్చింది. రియాన్ పరాగ్ ను ఔట్ చేసిన ఈ ప్రమాదకరమైన బౌలర్ వెలుగులోకి వచ్చాడు.ఎడమ చేతి వాటం పేసర్ కుల్వంత్ ఖేజ్రోలియా మధ్యప్రదేశ్ తరపున దేశవాళీ క్రికెట్ లో ఆడుతున్నాడు. రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో కుల్వంత్ ఖేజ్రోలియా డబుల్ హ్యాట్రిక్ సాధించాడు. ఖేజ్రోలియా 2024లో బరోడాపై 4 బంతుల్లో 4 వికెట్లు పడగొట్టాడు. భారత ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో అలా చేసిన మూడో బౌలర్ అయ్యాడు. ఖేజ్రోలియా కంటే ముందు శంకర్ సైనీ, మహ్మద్ ముదస్సిర్ ఈ ఘనతను సాధించారు. ఆ సమయంలో కుల్వంత్ ఖేజ్రోలియా శాశ్వత్ రావత్, మహేష్ పితియా, భార్గవ్ భట్, ఆకాష్ సింగ్‌ల వికెట్లు తీశాడు. శాశ్వత్ రావత్ క్లీన్ బౌల్డ్ అయిన వీడియో చాలా రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ అయింది.కుల్వంత్ ఖేజ్రోలియా ఆట పరంగా అంత పేరును సంపాదించుకోలేకపోయాడు. ఖేజ్రోలియా 2018 నుంచి ఐపీఎల్ లో ఆడుతున్నాడు. కానీ ప్రతి సీజన్‌లో ఖేజ్రోలియాకు చాలా తక్కువ అవకాశాలు లభించాయి. 2018లో ఖేజ్రోలియా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడాడు. కుల్వంత్




ఖేజ్రోలియా 3 మ్యాచ్‌ల్లో 65 బంతుల్లో 107 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టాడు. 2019లో ఆర్సీబీ తరపున 2 మ్యాచ్ లు ఆడిన ఖేజ్రోలియా.. ఒక వికెట్ తీసుకున్నాడు. 2020, 2021, 2022 సంవత్సరాల్లో ఐపీఎల్ ఆడలేకపోయాడు.2023లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ఖేజ్రోలియాను జట్టులోకి తీసుకుంది. కేకేఆర్ తరపున 2 మ్యాచ్‌లు ఆడి ఒక వికెట్ తీసుకున్నాడు. ఈ సీజన్‌లో అంటే ఐపీఎల్ 2025లో కుల్వంత్ ఖేజ్రోలియాను గుజరాత్ టైటాన్స్ రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ఖేజ్రోలియా రాజస్థాన్ రాయల్స్ తో తన తొలి మ్యాచ్ ఆడగలిగాడు. అతను 3 ఓవర్లలో 29 పరుగులు ఇచ్చాడు. ఖేజ్రోలియా ఓ సీజన్ లో ముంబై ఇండియన్స్ జట్టులో కూడా భాగమయ్యాడు. రాజస్థాన్ లో జన్మించిన కుల్వంత్ ఖేజ్రోలియా ఎడమచేతి వాటం మీడియం పేస్ బౌలర్.

# వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యానికి సురక్షితం?



బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం, జీవనశైలి, వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి. వారానికి ఎంత బీరు తాగొచ్చు? ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్?తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. "ఊపిరితిత్తులు తేడా రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్ల కరిగించడానికిసహాయపడతాయి. బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు: బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# రాత్రిపూట ఇలాంటి ఫుడ్ తిన్నారో ముప్పతిప్పలు పడాల్సిందే!


రాత్రి భోజనం రోజంతా చేసిన శ్రమకు విశ్రాంతిని ఇచ్చే సమయం. అయితే రాత్రిపూట తినే ఆహారం మన ఆరోగ్యం మీద పెద్ద ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో తీసుకునే ఆహారం జీర్ణక్రియను ప్రభావితం చేయటంతో పాటు నిద్రపై కూడా ప్రభావం చూపుతుంది. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. రాత్రిపూట ఏం తినాలి, ఏం తినకూడదు అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం 1. హై కేలరీ, ఫ్యాట్ ఫుడ్ పిజ్జా, బర్గర్, చీప్స్ వంటి హై కేలరీ, అధిక కొవ్వు ఉన్న ఆహారాలు రాత్రి తినడం వల్ల జీర్ణక్రియ గందరగోళానికి గురవుతుంది. ఇవి అకాలంగా బరువు పెరగడానికి మరియు హార్ట్ ప్రాబ్లమ్స్‌కు దారితీస్తాయి. వేయించిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, క్రీములు వంటి కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీని వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. "ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?'' 2. మసాలా ఆహారాలు మిర్చి, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలు రాత్రిపూట తీసుకుంటే, ఆమ్లపిత్తం , అజీర్తి సమస్యలు వస్తాయి. వీటి వల్ల నిద్ర లేమి కలిగే అవకాశమూ



ఉంది. గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలకు కారణమవుతాయి. 3. తీపి పదార్థాలు తీపి పదార్థాలు, స్వీట్ డెసర్ట్స్ వంటి వాటిలో అధికంగా ఉండే చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. ఇది నిద్రను అంతరాయం కలిగిస్తుంది. దీర్ఘకాలికంగా చూస్తే ఇది షుగర్ లెవల్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. 4. కాఫీ, టీ, కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న పానీయాలు నిద్రను ప్రేరేపించే హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఇవి నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి, దీని వల్ల ప్రశాంతమైన నిద్రకు అంతరాయం కలుగుతుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?"ఃఎ నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! ।5. కొల్డ్ డ్రింక్స్ సోడా లేదా పాప్స్ వంటి పానీయాల్లో అధిక షుగర్ , కార్బొనేషన్ ఉంటుంది. ఇవి రాత్రిపూట జీర్ణక్రియను నెమ్మదించడంతో పాటు గ్యాస్ ట్రబుల్స్‌ను కలిగిస్తాయి. ఆల్కహాల్ నిద్ర చక్రాన్ని భంగపరుస్తుంది. దీని వల్ల నిద్రలేమి, నిద్రలో ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. 6. పుల్లన పళ్ళు నిమ్మకాయ, టమోటా , నారింజ, మామిడిపండు వంటి పుల్లని పండ్లు ఆమ్లపిత్తం, గ్యాస్ట్రిక్ ఇబ్బందులకు కారణం అవుతాయి. ఇవి రాత్రి జీర్ణక్రియ ప్రక్రియను అసమతుల్యం చేస్తాయి. ఇవి అజీర్తిని కలిగిస్తాయి. 7. అధిక ఫైబర్ ఆహారం రాత్రిపూట అధిక ఫైబర్ ఉన్న ఆహారం తీసుకుంటే, అది జీర్ణక్రియపై భారం పెడుతుంది. ఇది నిద్రలో విఘాతం కలిగించే అవకాశం ఉంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" రాత్రి భోజనంలో ఏం తినాలి? రాత్రిపూట తేలికపాటి ఆహారం తినడం మంచిది. సూప్స్, పాలకూర, పెరుగు వంటి ఆహారాలు ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటాయి. బాదం, ఆపిల్, బేరి వంటి పండ్లు తినవచ్చు . బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి ధాన్యాలు తినవచ్చు. వెచ్చని పాలు తాగడం నిద్రకు మంచిది. భోజనాన్ని నిద్రపోయే ముందు కనీసం 2 గంటల ముందు పూర్తిచేయండి. తేలికపాటి వ్యాయామం లేదా నడక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సరైన ఆహారపు అలవాట్లతో రాత్రిపూట ఆరోగ్యకరమైన జీవనశైలిని అభివృద్ధి చేసుకోవచ్చు.

# పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు ఎందుకు వెళ్లరో తెలుసా..?

పీరియడ్స్ అంటే మహిళలకు ప్రతి నెలా వచ్చే రక్తస్రావం. ఇది సహజమైన శారీరక ప్రక్రియ. ఇది ప్రతి నెలా సుమారు 28 రోజులకు ఒకసారి జరుగుతుంది.అయితే పీరియడ్స్ సమయంలో చాలామంది శుభకార్యాలకు దూరంగా ఉంటారు.పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం చాలా కాలంగా ఉన్న సాంప్రదాయ విశ్వాసం. దీనికి పలు కారణాలు చెప్పబడుతున్నాయి. అయితే వీటిలో ఎక్కువ భాగం సాంస్కృతిక, సామాజిక



నమ్మకాలపై ఆధారపడి ఉంటాయి. శాస్త్రీయంగా ఏదైనా నిర్ధారణ లేదు. సాంప్రదాయ నమ్మకాల ప్రకారం: పీరియడ్స్‌ను అశుభంగా భావించే సంస్కృతులు ఉన్నాయి. ఈ సమయంలో మహిళలు శుభకార్యాలకు వెళితే అది అశుభ ఫలితాలను తెస్తుందని నమ్ముతారు.పీరియడ్స్ సమయంలో మహిళలు అశుద్ధులుగా భావించబడతారు. కాబట్టి పవిత్రమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చెబుతారు.గతంలో సానిటరీ ప్యాడ్లు వంటి సౌకర్యాలు లేకపోవడంతో పీరియడ్స్ సమయంలో మహిళలు శారీరకంగా అస్వస్థంగా ఉండేవారు. అందుకే శుభకార్యాలకు వెళ్లకుండా ఉండాలని సూచించేవారు. " సాల్మన్ చేప తింటే అందంతో పాటు ఆరోగ్యం.. ఆడవాళ్లు తరచూ తింటే?" ఆధునిక దృక్పథం: పీరియడ్స్ ఒక సహజ ప్రక్రియ. ఇది అశుభం కాదు. శాస్త్రీయంగా ఈ నమ్మకానికి ఎలాంటి ఆధారం లేదు.ఆధునిక సమాజంలో మహిళలు సమాన హక్కులను పొందుతున్నారు. పీరియడ్స్‌ను అశుభంగా భావించడం కాలం చెల్లిన భావన.పీరియడ్స్ సమయంలో మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. అవసరమైతే విశ్రాంతి తీసుకోవాలి. కానీ శుభకార్యాలకు వెళ్లడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు. నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । ముగింపు: పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం సాంస్కృతికంగా వారసత్వంగా వస్తున్నది. అయితే ఆధునిక సమాజంలో ఈ నమ్మకానికి స్థానం లేదు. మహిళలు తమ శరీర శాస్త్రాన్ని అర్థం చేసుకోవాలి. తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. సమాజం కూడా మహిళలను సమానంగా చూడాలి.

# టీ తాగేటప్పుడు ఈ ఆహారాలు ఎట్టి పరిస్థితుల్లో తినొద్దు.. తిన్నారో?



టీ భారతీయుల జీవితంలో ఒక ముఖ్యమైన పానీయం. ఉదయం లేవగానే ఒక కప్పు టీ తాగడం చాలామందికి అలవాటు. అయితే, చాలామంది టీతో పాటు అనేక రకాల ఆహార పదార్థాలను తీసుకుంటారు. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. టీతో కలిపి తీసుకునే కొన్ని ఆహారాలు జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వంటి సమస్యలకు దారితీయవచ్చు. కానీ, టీతో పాటు ఏ ఆహారాలు తీసుకోవాలి, ఏవి తీసుకోకూడదు అనేది చాలా మందికి తెలియదు. టీతో కలిపి కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. టీతో కలిపి తినకూడని ఆహారాలు: 1. ఇనుము-సమృద్ధి ఆహారాలు తాజా ఆకుకూరలు, మటన్, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలు టీ తాగేటప్పుడు తీసుకోవడం ఆరోగ్యానికి తగదు. టీలో ఉన్న టానిన్స్ ఇనుము శోషణను తగ్గిస్తాయి, ఇది శరీరంలో రక్తహీనతకు కారణమవుతుంది. "టీ లబ కాఫీ : ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?" 2. పాలు, పెరుగు పాలు కలిపిన టీ తీసుకోవడం సాధారణమైన విషయం. అయితే, కొన్ని సందర్భాల్లో టీతో పాటు పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకుంటే జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలగవచ్చు. క్రీములు లేదా ఎక్కువ పాలు కలిపిన టీతో దూరంగా ఉండడం మంచిది. పాలు టీలోని పదార్థాలతో కలిసి పోషకాల శోషణను తగ్గిస్తాయి. 3. సిట్రస్ ఆహారాలు నిమ్మరసం, కమలా వంటి ఆమ్లజన్య పండ్లు టీ తాగేటప్పుడు తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో అసౌకర్యాలు కలిగే అవకాశం ఉంది. టానిన్స్, ఆమ్ల పదార్థాలు కలిసి ఆకలిని తగ్గించి గ్యాస్ సమస్యలు తెస్తాయి 4. తీపి పదార్థాలు టీ తాగేటప్పుడు అధిక తీపి పదార్థాలు (కేక్స్, చాక్లెట్లు) తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను అధికం చేసి, అది కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. దీని వల్ల అవయవాలు ప్రభావితమవుతాయి. "పేపర్ కప్‌లో టీ, కాఫీ తాగితున్నారా?.. ఒక్క సారి ఈ విషయాలు తెలుసుకోండి." నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! 5. ఆమ్లజన్య కూరగాయలు టమోటాలు , ఎండుమిరపకాయల వంటి ఆమ్లజన్య కూరగాయలను టీ తాగేటప్పుడు తినడం వల్ల కడుపులో మంటలు, అసౌకర్యాలు వస్తాయి. ఉల్లిపాయల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది గుడ్డులోని ప్రోటీన్ టీలోని పదార్థాలతో కలిసి జీర్ణం కావడానికి కూడా కష్టపడుతుంది. 6. గ్రీన్ టీతో చిక్కులు గ్రీన్ టీ తాగేటప్పుడు అధిక కార్బోహైడ్రేట్లు లేదా ఘన ఆహారాలు తినడం వల్ల టీ యొక్క శోషణకు ఆటంకం కలుగుతుంది. ఫ్రూట్ సలాడ్‌లో ఉండే ఫ్రక్టోజ్ టీతో కలిపి జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వచ్చే అవకాశం ఉంది. మొలకెత్తిన గింజల్లో ఉండే ఎంజైమ్‌లు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. 7. తీవ్ర సుగంధ ద్రవ్యాలు కలిగిన ఆహారాలు మసాలా ఆహారాలు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. జీడిపప్పు, గుడ్లు, మసాలా పదార్థాలు ఎక్కువగా కలిగిన ఆహారాలను టీ తాగేటప్పుడు దూరంగా ఉంచడం మంచిది. ఇవి టీని అసహనీయంగా మారుస్తాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" టీని ఎప్పుడు తాగాలో, ఏం తినాలో వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. మీ ఆరోగ్య పరిస్థితులను బట్టి మీరు ఏం తినాలి అనేది నిర్ణయించాలి. ఏదైనా సందేహం ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

# చలికాలంలో పైనాపిల్ తింటున్నారా? అయితే ఆగండి!

పైనాపిల్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. పైనాపిల్ లో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. ఇది ఉష్ణ మండల ప్రాంతాలకు చెందిన ఒక రుచికరమైన పండు .తియ్యటి రుచి, వాసన తో ఉండే ఈ పైనాపిల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే పైనాపిల్ చలికాలంలో తినకపోవడమే మంచిది అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీళ్ళు పైనాపిల్ తినొద్దు చలికాలంలో పైనాపిల్ ఎక్కువగా తినొద్దని, ఇది తినడం వల్ల నోరు కొట్టుకుపోయే ప్రమాదం వస్తుందని చెబుతున్నారు. గర్భిణీలు కూడా ప్రెగ్నెన్సీ వచ్చిన తొలి రోజుల్లో పైనాపిల్ ని తినడం మంచిది కాదని, ఇది గర్భస్రావాన్ని పెంచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో చాలా మంది అలర్జీ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు పైనాపిల్ తినడం మంచిది కాదని చెబుతున్నారు. "ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!" ఈ నొప్పులతో పైనాపిల్ తినొద్దు పైనాపిల్ అలర్జీని మరింత పెంచుతుందని ఇందులో ఉండే ఎంజైమ్ లు పెదవులు మందంగా మారడం, నోరు కొట్టుకుపోవడం వంటి దుష్ప్రభావాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. ఇక ఆర్థరైటిస్ తో బాధపడేవారు పైనాపిల్ ను శీతాకాలంలో పొరపాటున కూడా తినకూడదు. ఇది కీళ్లనొప్పులను, ఒళ్ళు నొప్పులను తీవ్రతరం చేస్తుంది. ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ జోలికి పోకండి సైనస్ సమస్యలు శీతాకాలంలోనే ఎక్కువ వేధిస్తాయి. ముక్కు మూసుకుపోవడం, గొంతు నొప్పి రావడం, కఫం సమస్యలు చోటు చేసుకోవడం, పొడి దగ్గు రావడం వంటి ఇబ్బందులు శీతాకాలంలోనే వస్తాయి.ఈ సమస్యలతో బాధపడేవారు పైనాపిల్ అస్సలు తినకూడదు.తింటే సమస్య మరింత జటిలం అవుతుంది. పైనాపిల్ లో ఎక్కువ మొత్తంలో సుక్రోజ్ షుగర్ ఉంటుంది. ఇది త్వరగా జీర్ణం కాదు.నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । షుగర్ ఉన్నవారు, యాంటీ బయాటిక్స్ వాడేవారు పైనాపిల్ తినొద్దు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ చక్కెరను త్వరగా జీర్ణం చేసుకోలేరు. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పైనాపిల్ ను తినకుండా ఉంటే మంచిది. యాంటీబయాటిక్స్ తీసుకునేవారు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే పైనాపిల్ లో బ్రొమెలైన్ ఎంజైమ్ యాంటీబయోటిక్స్ ప్రభావాన్ని బాగా తగ్గిస్తుంది. దీంతో ఆరోగ్యం దిగజారిపోతుంది. కనుక చలికాలంలో పైనాపిల్ ని ఎక్కువగా తినకుండా ఉంటేనే మంచిది. పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలతో బాధపడేవారు చలికాలంలో పైనాపిల్ జోలికి పోకండి.





# సినిమా



## పుష్ప 2 స్టైల్ లో రానా సతీమణి.. స్టన్నింగ్!



స్పెషల్ అప్డేట్స్ షేర్ చేసే మిహీకా.. సినీ ఇండస్ట్రీకి సంబంధం లేకపోవడంతో ఆ జోలికి వెళ్లరు. రానా మూవీలకు సంబంధించిన అప్డేట్స్ కూడా ఇవ్వరు. ఫ్యామిలీ విషయాలు అప్పుడప్పుడు పంచుకుంటూ ఉంటారు. అందులో రానా గురించే ఎక్కువగా కనిపిస్తుంటాయి పోస్టులు. అవి సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు వైరల్ అవుతుంటాయి అదే సమయంలో తన గ్లామరస్ ప్రజెంటేషన్ తో హీరోయిన్లకు గట్టి పోటీ ఇస్తూ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్ గా నిలుస్తుంటారు మిహీకా. చిన్న గ్యాప్ తీసుకుని నెట్టింట స్పెషల్ ఫోటో షాట్స్ పోస్ట్ చేస్తుంటారు. మోడ్రన్ ఔట్ ఫిట్స్ లో పిక్స్ తీసుకుని.. హీరోయిన్లకు మించిన అందంతో ఓ రేంజ్ లో నెటిజన్లను అలరిస్తుంటారు దగ్గుబాటి కోడలు. తాజాగా స్పెషల్ పిక్ ను షేర్ చేశారు మిహీకా. అందులో వైట్ అండ్ వైట్ శారీలో కనిపించారు. స్పెషల్ ఏంటంటే ఆమె బ్లౌజ్ పై ఉన్న రెడ్ కలర్ హ్యాండ్ ప్రింట్ అందరినీ ఆకర్షిస్తోంది. ఆమె ఇచ్చిన క్యాప్షన్ కూడా ఆకట్టుకుంటోంది. “హ్యాండ్ ప్రింట్? లిమిట్. ఎడిషన్. ఒకే రకమైనది. హృదయపూర్వకంగా రెడీ చేసినది” అంటూ క్యాప్షన్ ఇచ్చారు. అయితే మిహీకా.. పుష్ప రాజ్ స్టైల్ ఫాలో అయ్యారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. రీసెంట్ గా వచ్చి బ్లాక్ బస్టర్ హిట్ అయిన పుష్ప-2 సినిమాలో అల్లు అర్జున్ ఔట్ ఫిట్స్ పై హ్యాండ్ ప్రింట్ ఉంటుందన్న విషయం తెలిసిందే. అప్పట్లో పుష్ప రాజ్ స్టైల్ షర్ట్స్ ఫుల్ వైరల్ అయ్యాయి. ఆన్ లైన్ వెబ్ సైట్స్ లో కూడా కనిపించాయి. ఇప్పుడు అదే స్టైల్ ను మిహీకా ఫాలో అయ్యారని, క్రేజీగా ఉందని నెటిజన్లు చెబుతున్నారు. పుష్ప బ్రాండ్, పుష్ప గాడి ఫ్రెండ్ వైఫ్ అంటూ కామెంట్స్ సెక్షన్ నింపుతున్నారు. సో బ్యూటిఫుల్ అండ్ స్టన్నింగ్ మిహీకా మేడమ్ అంటూ పొగిడేస్తున్నారు. మొత్తానికి పుష్ప స్టైల్ ఫాలో అయ్యి ఒక్క పిక్ తో ఫుల్ ట్రెండింగ్ లోకి వచ్చారు మిహీకా.

## విశ్వంభర రిలీజ్ బ్లాక్ బస్టర్ డేట్ కి ఫిక్సైందా!

'విశ్వంభర' రిలీజ్ తేదీపై మేకర్స్ నిర్ణయం తీసుకున్నారా? రిలీజ్ తేదీ ఫిక్సై పోయిందా? ప్రచారం పనులు కూడా షురూ చేయడానికి రెడీ అవుతున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వశిష్ట దర్శకత్వంలో 'విశ్వంభర' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. వాస్తవానికి ఈ సినిమా ఇప్పటికే రిలీజ్ అవ్వాలి.వాయిదా పడుతుంది. ఈ నేపథ్యంలో సినిమాకి సంబంధించిన అప్ డేట్స్ కూడా హైడ్ చేసారు. దీంతో రిలీజ్ తేది ఎప్పుడొస్తుందా? అని మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రిలీజ్ ముహూర్తం పెట్టినట్లు వార్తలొస్తున్నాయి. జులై 24న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ తేదీకి ఓ ప్రత్యేకత కూడా ఉంది. మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఇంద్ర' సినిమా సరిగ్గా ఇదే నెల తేదీలో రిలీజ్ అయింది. అప్పట్లో ఈ సినిమా ఎంత పెద్ద హిట్ అయిందే తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ తేదీ సెంటిమెంట్ గానూ కలిసొస్తుందని మేకర్స్ జూలై 24 ఫిక్స్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే ఈనెల 12 నుంచి ప్రచారం పనులు కూడా మొదలు పెట్టబోతున్నారుట. దీనిలో భాగంగా తొలి లిరికల్ సాంగ్ ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారుట. ఇది రాముడిపై సాగే భక్తి గీతమని సమాచారం. అదే



జరిగితే అప్పటి నుంచి ఒక్కో సాంగ్ రిలీజ్ వరకూ శ్రోతల ముందుకు రానున్నాయి. అలాగే టీజన్, ట్రైలర్ ఇలా ఒక్కొక్కటిగా రిలీజ్ చేయనున్నారు. ఇదొక సోషియో ఫాంటసీ అడ్వెంచర్ థ్రిల్లర్. చిరంజీవి కెరీర్ లోనే మరో భారీ బడ్జెట్ చిత్రమిది. 'సైరా నరసింహారెడ్డి' తర్వాత అంతటి బడ్జెట్ తో నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది.

## చరణ్ ఇలా పెద్ది డైలాగ్ చెప్తే..!




ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపించేది, కనిపించేది ఏఐ టెక్నాలజీ అనే విషయం తెలిసిందే. ఈ టెక్నాలజీ మొత్తం ప్రపంచాన్ని మార్చే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఉన్న వారిని లేనట్లుగా, లేని వారిని ఉన్నట్టు, చేయని పనిని చేసినట్లు, చేసిన పనిని చేయనట్టు ఇలా చెప్పుకుంటూ పోతే ఏఐ చేయలేని పని ఏమీ ఉండదేమో అన్నట్లుగా పరిస్థితి మారింది. ప్రస్తుతం ఏఐ అనేది ప్రారంభ దశలోనే ఉంది. అయినా కూడా సోషల్ మీడియాను వినియోగించి చేస్తున్న పనులు అన్నీ ఇన్నీ లేవు. ఏఐను వినియోగించి ఏకంగా సినిమాలనే రూపొందించవచ్చు అంటున్నారు. ఆ రోజులు కూడా భవిష్యత్తులో వస్తాయి. రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' నుంచి శ్రీరామ నవమి సందర్భంగా వీడియోను విడుదల చేశారు. ఆ వీడియోలో రామ్ చరణ్ లుక్‌తో పాటు డైలాగ్, క్రికెట్ ఆడుతున్న విధానం, మ్యూజిక్ ఇలా ప్రతి ఒక్కటి ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా చరణ్ చెప్పిన ఒటే పని సేసేనాకి ఒకే నాగ బతికేనాకి ఇంత పెద్ద బతుకెందుకు? ఏదైనా ఈ నెల మీద ఉన్నప్పుడే సేసేయ్యాల పుడతామా ఏటి మళ్లీ.. డైలాగ్ బాగా పాపులర్ అయింది. ఆ డైలాగ్ ను తీసుకుని సోషల్ మీడియాలో ఒక నెటిజన్ చరణ్ అయ్యప్ప మాలలో ఉన్న వీడియోతో మార్ఫింగ్ చేశాడు. అది మార్ఫింగ్ వీడియో అని చెప్పినా నిజమా అని ఆశ్చర్య పోయేంత నేచురల్‌గా దాన్ని క్రియేట్ చేశారు. పెద్ది ఫీవర్ ప్రస్తుతం రామ్ చరణ్ ఫ్యాన్స్‌లో పీక్స్‌లో ఉంది. ఆ ఫీవర్ నేపథ్యంలో వచ్చిన ఈ ఏఐ వీడియో అంతకు మించి అన్నట్లుగా ఉంది. ఓ రేంజ్‌లో చరణ్ పెద్ద డైలాగ్ వైరల్ అవుతోంది. ఇప్పుడు ఈ ఏఐ టెక్నాలజీతో చేసిన వీడియో సైతం వైరల్ అవుతోంది. తక్కువ సమయంలోనే ఏకంగా లక్ష వ్యూస్‌ను సొంతం చేసుకోవడంతో పాటు భారీ ఎత్తున షేర్స్‌ను దక్కించుకుంది. మొత్తానికి రామ్ చరణ్ పెద్ద సినిమా గురించి ఏ చిన్న విషయం అయినా సోషల్ మీడియాను షేక్ చేస్తూ వస్తోంది. ముందు ముందు కూడా పెద్ద సినిమా విశేషాలు ఏ స్థాయిలో వైరల్ అవుతాయో చూడాలి. రామ్ చరణ్ లుక్‌కి మంచి రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఉప్పెన సినిమా తర్వాత బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ఇదే కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పైగా రంగస్థలం తరహా సినిమా రా కంటెంట్‌తో ఈ సినిమాలో చరణ్ కనిపించబోతున్నారు. సుకుమార్ శిష్యుడు అయిన బుచ్చిబాబు గురువుకి తగ్గ శిష్యుడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అద్భుతమైన నటన ప్రతిభ ఉన్న రామ్ చరణ్ ఈ సినిమాలో ఆట కూలీ పాత్రలో కనిపిస్తాడని తెలుస్తోంది. ఒకటే పని చేసేకి ఇంత పెద్ద బతుకు ఎందుకు అనే డైలాగ్‌లో ఈ సినిమాలో చరణ్ విభిన్నమైన ఆటలు ఆడుతాడని తెలుస్తోంది. ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. ఏ ఆర్ రెహమాన్ సంగీతాన్ని అందించనుండగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ ఈ సినిమాలో కీలక పాత్రలో కనిపించబోతున్నారు.

## త్రిష-ఛార్మి: 20 ఏళ్లుగా కాల పరీక్షను తట్టుకుని!

రెండు దశాబ్దాలకు పైగా సౌత్ సినిమాని ఏలిన త్రిష ఇప్పటికీ అగ్ర నాయికగా కెరీర్ రన్ కొనసాగిస్తోంది. అయితే తన స్నేహితురాలు ఛార్మి కౌర్ మాత్రం నటనకు దూరమై, ప్రస్తుతం నిర్మాతగా కొనసాగుతున్నారు. గ్రేట్ ఫ్రెండ్స్ త్రిష- చార్మి మధ్య స్నేహబంధం కాలపరీక్షను తట్టుకుని నిలబడటం చర్చగా మారింది. త్రిష ఎంత పెద్ద స్టార్ అయినా తన స్నేహితులను అస్సలు విడిచిపెట్టరనడానికి ఇది ఒక ఉదాహరణ. చాలా మంది సహోద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలను కొనసాగిస్తున్నా.. ఏళ్లతరబడి కొద్దిమందితో మాత్రమే సన్నిహిత బంధాన్ని కొనసాగించగలరు. అటువంటి శాశ్వత స్నేహం త్రిషకు నటి చార్మీ కౌర్‌తో ఉంది. ఇటీవలి ఎగ్జయిటింగ్ ఇన్‌స్టా పోస్ట్ దీనికి ప్రూఫ్. ఛార్మి. 'కాదల్ అళివతిల్లై'లో సింబు సరసన తమిళంలోకి అడుగుపెట్టిన చార్మీ తరువాత 'కాదల్ కిసు కిసు'లో కనిపించారు. తరువాత టాలీవుడ్‌పై దృష్టి సారించి ఇక్కడ ఛార్మి అగ్రనటిగా స్థిరపడ్డారు. తరువాత నిర్మాతగాను మారారు. ఈ ప్రయాణం ఎలా ఉన్నా కానీ త్రిషతో ఛార్మి వ్యక్తిగత బంధం ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ స్నేహం కాల పరీక్షను తట్టుకుని నిలిచిందంటూ చర్చ సాగుతోంది. ఇటీవల త్రిష - చార్మి చాలా కాలం తర్వాత తిరిగి కలిశారు. ఇద్దరూ తమ రీయూనియన్ సెలబ్రేషన్ ని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫోటోల రూపంలో షేర్ చేసారు. 20 సంవత్సరాలకు పైగా గడిచినప్పటికీ వారి స్నేహం ఎలా బలంగా ఉందో వారి పోస్ట్‌లలో కనిపిస్తోంది.



## చీకటిలో అందాల పూజ



బుట్టబొమ్మ పూజా హెగ్డే ఈమధ్య కాలంలో టాలీవుడ్ సినిమాల్లో ఎక్కువగా కనిపించడం లేదు. తెలుగులో ఈమె చివరగా రాధేశ్యామ్ సినిమాలో హీరోయిన్‌గా నటించింది. అదే ఏడాది ఆచార్య, ఎఫ్ 3 సినిమాల్లో ముఖ్య పాత్రల్లో, ఐటెం సాంగ్‌లో కనిపించింది. పూజా హెగ్డే గత ఏడాదిలో ఒక్క సినిమాను విడుదల చేయలేక పోయింది. దాదాపు రెండేళ్లు పెద్దగా ఆఫర్లు లేకుండానే కెరీర్‌ను నెట్టుకు వచ్చిన పూజా హెగ్డే చేతిలో ప్రస్తుతం అర డజను సినిమాలు ఉన్నాయి. అవన్నీ తమిళ్, హిందీ సినిమాలు కావడం విశేషం. ఈ ఏడాది ఇప్పటికే బాలీవుడ్ మూవీ 'దేవా' తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ప్రస్తుతం చేస్తున్న సినిమాలపై చాలా ఆశలు పెట్టుకుని ఉంది. తారక్.. మరో బిగ్ ఛాన్స్ తమిళ్‌లో ప్రస్తుతం ఈమె చేస్తున్న సూర్య 'రెట్రో'కి మంచి బజ్ ఉంది. ఆ సినిమా తర్వాత కోలీవుడ్‌లో మరింత బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హిందీలో ఈమెకు వరుసగా ఆఫర్లు తలుపు తడుతూనే ఉన్నాయి. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దశాబ్ద కాలం దాటినా కూడా అందం విషయంలో ఏమాత్రం తగ్గకుండా గతంతో పోల్చితే ఇంకాస్త ఎక్కువ అందంగా కనిపిస్తుంది అనడంలో సందేహం లేదు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న రజనీకాంత్ 'కూలీ' సినిమాలో ఐటెం సాంగ్ చేసే అవకాశం దక్కించుకోవడంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలవడం మాత్రమే కాకుండా మరిన్ని ఆఫర్లు సొంతం చేసుకునే అవకాశాలు ఉన్నాయి. సోషల్ మీడియాలో పూజా హెగ్డే రెగ్యులర్‌గా అందాల ఆరబోత ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తక్కువ కాకుండా దాదాపుగా 28 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పూజా హెగ్డే కలిగి ఉంది. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల్లోనూ అదే స్థాయిలో ఈ అమ్మడికి ఫాలోయింగ్ ఉంది అనడంలో సందేహం లేదు. హీరోయిన్‌గా సుదీర్ఘ కాలం పాటు కోలీవుడ్, బాలీవుడ్‌లో కొనసాగాలి అంటే అందాల ఫోటో షూట్స్ షేర్ చేస్తూ ఉండాలి. అందుకు తగ్గట్లుగానే పూజా హెగ్డే రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ డార్క్ షేర్ ఫోటోలను అభిమానులతో పంచుకుంది. చీకటిలో లైట్ వెలుతురులో పూజా హెగ్డే అందంగా కనిపిస్తోంది. కవ్వించే విధంగా చూస్తున్న పూజా హెగ్డే ఫోటోలు మరోసారి వైరల్ అవుతున్నాయి. ఎంత అందంగా ఉన్న ఫోటోల్లో క్రియేటివిటీ ఉండాలి అంటారు. పూజా హెగ్డే ఫోటోల్లో ఎక్కువ శాతం క్రియేటివిటీ కనిపిస్తుందని, ఆమె సెల్ఫీ తీసుకున్నా చాలా భిన్నంగా ఆకట్టుకునే విధంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**